నమస్తే తెలంగాణ

నిజామాబాద్

వాతావరణం
గరిష్ఠం 30.0°
కనిష్ఠం 16.5°

శనివారం 6, జనవరి 2018 ntnews.com ntnizamabad.com పేజీలు : 20



రెవెన్యూ భవనాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న ఈహెచ్‌ఎస్ సీఈవో పద్మ

త్వరలో అందుబాటులోకి

వెల్ నెస్ సెంటర్

- రెవెన్యూ భవనం అనుకూలంగా ఉంది
- చికిత్స, మందులు ఉచితంగా అందజేస్తాం
- ఈహెచ్‌ఎస్ సీఈవో కల్వకుంట్ల పద్మ

3

జిల్లాకేంద్రంలో త్వరలోనే వెల్ నెస్ సెంటర్‌ను ప్రారంభిస్తామని ఈహెచ్‌ఎస్ సీఈవో కల్వకుంట్ల పద్మ అన్నారు. కలెక్టరేట్‌లోని రెవెన్యూ అతిథి గృహం, ఎన్‌సీఆర్‌హెచ్‌డీ సెంటర్‌ను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ భవనం వెల్ నెస్ సెంటర్‌కు అనుకూలంగా ఉందని, ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు, ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు వెల్ నెస్ సెంటర్‌లో జ్వరం నుంచి క్యాన్సర్ వరకు చికిత్స, మందులు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. అత్యాధునిక వైద్య పరికరాలు, స్పెషలిస్టు వైద్యులు,సర్జన్‌తో పాటు ఆయుర్వేద, హోమియో, యోగా సంబంధించిన వైద్యులు, మందులు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. పనులు పూర్తిచేసి వీలైనంత త్వరగా వెల్ నెస్ సెంటర్‌ను అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు.

-నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ

మిషన్ స్పీడ్



- మిషన్ భగీరథ పనుల వేగవంతానికి సీఎం ఆదేశం
- నేడు వేముల ప్రశాంత్‌రెడ్డి సుడిగాలి పర్యటన
- హెలికాప్టర్‌లో మూడు పాత జిల్లాల సందర్శన
- సీఎం ఆదేశాల మేరకు పనుల ప్రగతిపై సమీక్ష

17

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మిషన్ భగీరథ పనుల'ను మరింత వేగవంతం చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఈ మేరకు మిషన్ భగీరథ వైస్ చైర్మన్, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డిని సుడిగాలి పర్యటను చేయాల్సిందిగా ఆదేశించారు. శనివారం ఒకే రోజు ఖమ్మం, వరంగల్, కరీంనగర్ పాత జిల్లాల్లో పనులను ఆయన పరిశీలిస్తారు. జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారు. హెలికాప్టర్ ద్వారా వేముల ప్రశాంత్‌రెడ్డి శనివారం సుడిగాలి పర్యటన చేయనున్నారు.

-నిజామాబాద్,నమస్తే తెలంగాణ ప్రతినిధి

నేడు 'నమస్తే తెలంగాణ' సంక్రాంతి ముగ్గుల పోటీ

- కలెక్టరేట్ మైదానంలో ఏర్పాట్లు పూర్తి
- హాజరుకానున్న ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు


3



నేడు జిల్లాలో పర్యటించనున్న ఎంపీ కల్వకుంట్ల కవిత

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

3



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న డొంకేశ్వర్ గ్రామస్తులు

ఊరు ఊరంతా..

- టీఆర్‌ఎస్ వెంటే ఉంటామని డొంకేశ్వర్ గ్రామం ఏకగ్రీవ తీర్మానం
- ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి తీర్మాన కాపీ అందజేత

18

తమ గ్రామాభివృద్ధికి భారీగా నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతగా నందిపేట మండలం డొంకేశ్వర్ గ్రామస్తులు టీఆర్‌ఎస్ వెంటే ఉంటామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ మేరకు గ్రామస్తులు శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపి తీర్మాన కాపీ అందజేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు.

-నందిపేట్ రూరల్

ఉమ్మడి జిల్లాకు ఎనిమిది మంది సీఐల నియామకం

నిజామాబాద్ క్రైం : నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పరిధిలో ఆరుగురు, కామారెడ్డి జిల్లాకు ఇద్దరు మొత్తం ఎనిమిది మంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను నియమిస్తూ హైదరాబాద్ వెస్ట్‌జోన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ స్టీఫెన్ రవీంద్ర శుక్రవారం మధ్యాహ్నం ఉత్తర్వులు వెలువడించారు. డిసెంబర్ 30వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పదోన్నతుల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా కమిషనరేట్ పరిధికి చెందిన ఎనిమిది మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతులు పొందారు. పదోన్నతులు పొందిన సిబ్బంది రెండు రోజుల క్రితం ఈనెల హైదరాబాద్‌లోని రేంజ్ ఆఫీస్‌లో రిపోర్ట్

ఇన్‌స్పెక్టర్ జనరల్ స్టీఫెన్ రవీంద్ర

చేయాల్సిందిగా ఆదేశాలు వచ్చాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఐజీ కార్యాలయంలో రిపోర్ట్ చేసిన సీఐలకు మళ్లీ నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో పోస్టింగ్‌లు కల్పిస్తూ ఉత్తర్వులు వెలువడించారు. ఈ మేరకు శుక్రవారం నిజామాబాద్ జిల్లాలో ఏడుగురు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను నియమించారు.

వివరాలు ఇలా ఉన్నాయి.

పి.మధు, నిజామాబాద్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్, ఇందూర్ జగదీశ్, టాస్క్‌ఫోర్స్ విభాగం సీఐ, కె.నరేందర్ రెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ సీఐగా, జి.నరేశ్, జిల్లా సీసీఎస్(సెంట్రల్ క్రైమ్ స్టేషన్), ధర్పల్లి సీఐగా ఉన్న ఎల్.రామాంజనేయులును డిచ్‌పల్లి సర్కిల్‌కు బదిలీ చేశారు, డి.కృష్ణ, రాచకొండ కమిషనరేట్ నుంచి ధర్పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులయ్యారు. కామారెడ్డి జిల్లాకు ఎ.సురేశ్, హైదరాబాద్ రేంజ్ ఆఫీస్ నుంచి కామారెడ్డి జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్‌గా, పి.రాజశేఖర్, కామారెడ్డి జిల్లా సీసీఎస్(సెంట్రల్ క్రైమ్ స్టేషన్) ఇన్‌స్పెక్టర్‌గా నియమిస్తూ ఐజీ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి


చింతల రవి (ఫైల్)

దోమకొండ : మండల కేంద్రానికి చెందిన ఒక యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు దోమకొండ ఎస్సై నరేందర్ శుక్రవారం తెలిపారు. దోమకొండకు చెందిన చింతల రవి (32) గోసంగివాడలోని ఒక పాడుబడిన ఇంటిలో ఉరివేసుకొన్నట్లు తెలిపారు. మృతునికి వివాహం జరిగింది. మృతునికి భార్య లావణ్య కూతుర్లు ప్రతిమ(4), పల్లవి(2) ఉన్నారు. భార్యా, భర్తకు మధ్య కొంత కాలంగా విభేదాలు రావడంతో భార్య పుట్టింటికి వెళ్లినట్లు తెలిపారు. శుక్రవారం అనుమానాస్పద స్థితిలో చనిపోవడంతో భార్య, బంధువులు హత్య చేసి ఉంటారని మృతుని తల్లి ఆరోపించిందని తెలిపారు. దీంతో అనుమానాస్పద స్థితిలో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఆమోదం మేరకు శవ పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా దవాఖానకు తరలించారు.

తహసీల్ కార్యాలయం ఎదుట ఆందోళన


తహసీల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

మాచారెడ్డి : మండలంలోని ఘన్‌పూర్(ఎం) గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం తహసీల్ కార్యాలయం ఎదుట పురుగుల మందు డబ్బాలతో ఆత్మహత్యాయత్నం చేశారు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు వారిని అడ్డగించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు. మాచారెడ్డి నుంచి సిద్దిపేట వెళ్లే మార్గంలో షుగర్ ఫ్యాక్టరీకి ఆనుకొని ఉన్న ఐదు ఎకరాల 20 గుంటల భూమిని రెవెన్యూ అధికారులు తమకు తెలియకుండానే ట్రాక్టర్‌తో చదును చేసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తాత, ముత్తాత ల నుంచి ఈ భూమిని నమ్ముకొని 20 కుటుంబాలు జీవనం సాగిస్తున్నామని, దాదాపు 80 సంవత్సరాల నుంచి ఆ భూమికి సంబంధించి రికార్డులు తమ దగ్గర ఉన్నాయని తమకు అన్యాయం చేస్తే తహసీల్ కార్యాలయం ఎదుట పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని ఆందోళన చేశారు. తహసీల్దార్ వారికి ఎటువంటి హామీ ఇవ్వకపోవడంతో తహసీల్దార్ శ్యామల, వీఆర్వో సూర్యవర్ధన్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

కల్వర్టులో పడి ఒకరు మృతి


మల్లారి బల్వంత్ మృతదేహం


కుటుంబీకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

రామారెడ్డి : కల్వర్టులో పడి యువకుడు మృతి చెందిన సంఘటన రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామశివారులో గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సదాశివనగర్, అమర్లబండ గ్రామానికి చెందిన మల్లారి బల్వంత్(28) గురువారం రాత్రి గ్రామం నుంచి రామారెడ్డి మండలంలోని తన అత్తగారి ఇంటికి వెళ్తుండగా పోసానిపేట్, గ్రామ శివారులోని రోడ్డు కల్వర్టులో పడి మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగుర వీందర్‌రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బల్వంత్ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఎమ్మెల్యే ఆర్అండ్‌బీ ఎస్ఈ అంజయ్యతో ఫోన్‌లో మాట్లాడి అధికారుల నిర్లక్ష్యంతోనే ఓ నిండు ప్రాణం బలైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌తో మాట్లాడి బాధిత కుటుంబానికి రూ.5 లక్షల నష్టపరిహారం ఇప్పించారు. మృతునికి భార్య అనూష, పిల్లలు వర్షిత్, రాజేశ్వరి ఉన్నారు. సంఘటన స్థలాన్ని కామారెడ్డి రూరల్ సీఐ భిక్షపతి పరిశీలించి, శవపరీక్షల నిమిత్తమై కామారెడ్డి దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వినయ్‌కుమార్ తెలిపారు.

పార్టీ తరపున ఆదుకుంటాం : ఎమ్మెల్యే

బల్వంత్ కుటుంబాన్ని పార్టీ తరపున ఆదుకుంటామని ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. మృతుని కుటుంబానికి టీఆర్ఎస్ పార్టీ నుంచి 2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తామన్నారు. అపద్బాంధు కింద రూ.50 వేలు వచ్చేలా చూస్తామన్నారు. మృతుని భార్యకు ఆమె చదువుని బట్టి ఉద్యోగం ఇప్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ దశరథరెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజిరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

స్వగ్రామానికి చేరుకున్న మృతదేహం

మాచారెడ్డి : మండలంలోని ఘన్‌పూర్(ఎం) గ్రామానికి చెందిన బుర్ర మోహన్‌గౌడ్ (45) బహ్రెయిన్‌లో మృతి చెందగా మృతదేహం శుక్రవారం స్వగ్రామానికి చేరుకుంది. గ్రామస్తులు, స్థానికులు తెలిపిన ప్రకారం.. బతుకుదెరువు కోసం గల్ఫ్ వెళ్లిన మోహన్‌గౌడ్‌కు అక్కడ పక్షవాతం రావడంతో ఐదునెలల క్రితం సొంత ఊరుకు వచ్చి చికిత్స చేయించుకొని నెల క్రితం మళ్లీ గల్ఫ్‌కు వెళ్లాడు. డిసెంబర్ 31న విధి నిర్వహణలో భాగంగా పనులు చేస్తూ అకస్మాత్తుగా కిందపడి తీవ్రగాయాలపాలయ్యాడు. దీంతో ఆయన సహచరులు దవాఖానకు తరలించగా ఆదివారం రాత్రి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్య కళావతి, తల్లి భూమవ్వ, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు బోరున విలపించారు. అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు.

కొలిప్యాక్‌లో..

జక్రాన్‌పల్లి : మండలంలోని కొలిప్యాక్ గ్రామానికి చెందిన గుద్దేటి బావన్న(58) అనే వ్యక్తి సౌదీ అరేబియా దేశంలో మృతి చెందగా శుక్రవారం మృతదేహం స్వగ్రామానికి చేరింది. బతుకుదెరువు కోసం 20 సంవత్సరాల నుంచి సౌదీలో పని చేస్తూ వస్తున్న బావన్న 45 రోజుల క్రితం మరణించినట్లు సమాచారం వచ్చిందని కుటుంబ సభ్యులు తెలిపారు. బావన్న మరణానికి గల కారణాలు తెలియరాలేదన్నారు. మృతుడికి భార్య గుద్దేటి భూదేవి, కూతురు లావణ్య, కొడుకు తరుణ్ ఉన్నారు.

గల్ఫ్‌లో శెట్‌పల్లి వాసి మృతి


శ్రీహరి మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబీకులు

మోర్తాడ్ : శెట్‌పల్లి గ్రామానికి చెందిన ఎలిగేటి శ్రీహరి(48) దుబాయ్‌లో మూడు రోజుల క్రితం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. 25 ఏళ్లుగా దుబాయ్ వెళ్తున్న శ్రీహరి వారం క్రితం బాత్‌రూంలో టీబీ ఎక్కువై కిందపడి తలకు తీవ్ర గాయాలై కోమాలోకి వెళ్లాడు. కోమాలకు వెళ్లిన శ్రీహరి మూడు రోజుల క్రితం మృతి చెందాడు. శుక్రవారం మృతదేహం శెట్‌పల్లి గ్రామానికి చేరుకుంది. సాయంత్రం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈయనకు భార్య, ముగ్గురు కొడుకులు ఉన్నారు.

అడవిలో మనిషిని పాతి పెట్టారా..?

ధర్పల్లి : మండలంలోని హొన్నాజీపేట్ గ్రామ పరిధిలోని అడవి ఒకరిని పాతి పెట్టి ఉంటారనే సందేహాలు విశ్వసనీయ వర్గాల ద్వారా వెల్లడయ్యాయి. హొన్నాజీపేట్ గ్రామం నుంచి కొటాల్‌పల్లి గ్రామానికి వెళ్లే రోడ్డులోని రాతి పరుపు బండ మల్లన్న ఆలయం వద్ద నుంచి అడవిలో కిలో మీటరు మేర లోపలికి అటవీ ప్రాంతంలోని మట్టిని సేకరించడానికి వెళ్లిన అడవి అధికారులు మనిషి పాతి పెట్టి ఉంటారనే విషయాన్ని సందేహంగానే గుర్తించినట్లు తెలుస్తోంది. మట్టి పరీక్షల కోసం మట్టి తవ్వుతుండగా మట్టి సులువుగా వచ్చి చూస్తే ఒకరిని ఆరు ఫీట్ల లోపల తవ్వి పాతి ఉంటారనే విషయాన్ని గుర్తించినట్లు తెలిసింది. కానీ అడవి అధికారులు ఏ విషయాన్ని బయటకు పొక్కనివ్వలేదు. పోలీసులకు సమాచారం అందించి శనివారం విషయాన్ని తేటతెల్లం చేసే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది.

విష గుళికలు తిని రెండు ఆవులు మృతి


దోమలెడ్గిలో మృతి చెందిన ఆవులు

కోటగిరి : మండలంలోని దోమలెడ్గి గ్రామ సమీపంలో సాగు చేసిన మొక్కజొన్న చేనులో విష గుళికలు తిని రెండు ఆవులు మృతి చెందినట్లు సర్పంచ్ అనంతవిఠల్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. దోమలెడ్గి గ్రామ శివారులో పచ్చ పురుగు సోకిందని ఓ రైతు మొక్కజొన్న చేనులో గుళికలు చల్లాడు. కాగా గ్రామంలోని హనుమాన్ మందిరానికి చెందిన రెండు ఆవులు(తల్లి, దూడ) మేత మేస్తూ మొక్కజొన్న చేనులో మేశాయి. దీంతో రెండు ఆవుల నోటిలో నుంచి నురగలు కారుస్తూ గ్రామంలోకి వచ్చాయి. వాటిని గమనించిన స్థానికులు వెంటనే చికిత్స కోసం సంబంధిత పశువైద్యాధికారునికి సమాచారం అందించారు. పశువైద్యాధికారి కిరణ్‌దేశ్‌పాండే అందుబాటు లేకపోయినా సిబ్బందికి దోమలెడ్గి గ్రామానికి పంపించారు. వారు వచ్చి చికిత్స చేసేలోపు పరిస్థితి విషమించి రెండు ఆవులు మృతి చెందాయి. రెండు ఆవులను ఎడ్లబండిపై ఊరేగింపు తీసి గ్రామ సమీపంలో గుంత తీసి అంత్యక్రియలు నిర్వహించారు.

ఇసుకను తరలిస్తున్న వాహనాల పట్టివేత

ఇందల్వాయి : మండలంలోని కేకే తండా నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్, ట్రాక్టర్లను ఎస్సై రాజశేఖర్ శుక్రవారం పట్టుకుని కేసును నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ.. రాత్రుల్లో మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న వాగుల నుంచి ఇసుకను, మొరంను అక్రమంగా తరలిస్తే జరిమానాతో పాటు కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

మందు బాబులకు రెండు రోజుల జైలు

బాల్కొండ : బాల్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఎనిమిది మందికి ఆర్మూర్ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ భాస్కర్ రెండు రోజుల జైలు శిక్ష విధించారని ఎస్సై స్వామిగౌడ్ తెలిపారు. అలాగే బాల్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో పేకాట ఆడిన ఐదుగురికి ఆర్మూర్ జడ్జి పది రోజుల పాటు జైలుశిక్ష విధించారని చెప్పారు.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

భిక్కనూరు : మండలంలోని పెద్దమల్లారెడ్డిలో ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలు కాగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్సై రాజుగౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చోట్కోళ్ల ఎల్లయ్య(53) అనే వ్యక్తి రోజూ మాదిరిగానే తన వ్యవసాయ బావి వద్ద పనులు ముగించుకుని గురువారం సాయంత్రం ఇంటికి తిరిగివస్తుండగా అదే గ్రామానికి చెందిన ఆటో అతివేగంగా వచ్చి వెనక నుంచి సైకిల్‌పై వెళ్తున్న ఎల్లయ్యను ఢీకొట్టింది. దీంతో ఎల్లయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం కామారెడ్డి దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ తెల్లవారు జామున ఎల్లయ్య మృతి చెందాడని తెలిపారు. మృతుని భార్య రాజవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న ఎస్సై తెలిపారు.

నిందితుడి రిమాండ్

నందిపేట్ : మండలంలోని బాద్గుణ గ్రామానికి చెందిన మైనర్ బాలికపై లైంగికదాడికి పాల్పడిన ఈర్నాల సాయిలు అనే నిందితుడిని శుక్రవారం రిమాండ్ చేసినట్లు ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు. నందిపేట్‌కు చెందిన ఈర్నాల సాయిలు ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 2న బాద్గుణకు చెందిన మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసి తీసుకెళ్లి, లైంగికదాడి చేయబోయాడని, బాధితురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై నిర్భయ చట్టం కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై వివరించారు.

11 మంది బైండోవర్

దోమకొండ : మండలంలోని మూడు గ్రామాలకు చెందిన ఇసుక అక్రమ రవాణా చేసే వారిని అదుపులోకి తీసుకొని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు దోమకొండ ఎస్సై నరేందర్ శుక్రవారం తెలిపారు. మండలంలోని అంచనూర్, సంగమేశ్వర్, అంబారిపేట గ్రామాలకు చెందిన 11 మంది అక్రమ ఇసుక రవాణా చేసే వారిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు.

గాంధారిలో..

గాంధారి : నాటుసారాను తయారు చేస్తూ పట్టుబడిన ఇద్దరు నిందితులను శుక్రవారం గాంధారి తహసీల్దార్ లక్ష్మణ్ ఎదుట ఎక్సైజ్ అధికారులు బైండోవర్ చేశారు. ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ ఏఎల్ఎన్ స్వామి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెంకటాపూర్ తండాకు చెందిన కాత్రోత్ లక్ష్మి, అభిలాష్ గతంలో నాటుసారాను తయారు చేసి విక్రయిస్తు పట్టుబడినట్లు తెలిపారు. వీరు భవిష్యత్తులో ఎలాంటి తప్పు చేయకూడదనే ఉద్దేశంతో ముందస్తుగా బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై సృజన, కానిస్టేబుల్ దేవా ఉన్నారు.

నేడు ఉద్యోగుల

కౌన్సిల్ సమావేశం

హాజరుకానున్న ప్రముఖులు

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ: ప్రభుత్వ ఉద్యోగుల కౌన్సిల్ సమావేశం శనివారం జరుగుతుందని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ తెలిపారు. జిల్లాకేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి అనుమతి మేరకు ఉద్యోగుల కౌన్సిల్ సమావేశం రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఉదయం 11గంటలకు జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో టీఎన్జీవోస్ 2018 డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి, ఎంపీ కల్వకుంట్ల కవిత, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్, బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్‌రావు, టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్ష కార్యదర్శులు కారం రవీందర్‌రెడ్డి, రాజేందర్, ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి పాల్గొంటారని అన్నారు. ఉద్యోగుల కౌన్సిల్ సమావేశ నిర్వహణకు కలెక్టర్ అనుమతి ఇచ్చారని తెలిపారు. ఈ కౌన్సిల్ సమావేశానికి ప్రభుత్వ ఉద్యోగులు హాజరు కావాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు అమృత్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి, నాయకులు సుధాకర్ రావు, సత్యనారాయణ, పోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాకు రానున్న కొత్త కలెక్టర్

కలెక్టరేట్: జిల్లా కలెక్టర్‌గా నియమితులైన ఎం. రామ్మోహన్‌రావు నిజామాబాద్‌కు రానున్నారు. శనివారం ఉదయం 11గంటలకు నూతన కలెక్టర్ ఉద్యోగ బాధ్యతలు స్వీకరిస్తారు. జిల్లాలో గత ఐదు నెలలుగా కలెక్టర్ లేనందున ఆ బాధ్యతలను ఇన్‌చార్జి కలెక్టర్‌గా రవీందర్‌రెడ్డి నిర్వర్తించారు. క్యాంపు కార్యాలయం, కలెక్టర్ కార్యాలయాన్ని సిద్ధం చేస్తున్నారు. కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో మత్స్య శాఖ కార్యదర్శిగా పనిచేసిన ఎంఆర్ఎం రావు 2017, ఏప్రిల్ 13న తెలంగాణకు డిపుటేషన్‌పై వచ్చారు. 2019, ఏప్రిల్ 12 వరకు డిపుటేషన్‌పై పనిచేయనున్నారు. కలెక్టర్ ఎం. రామ్మోహన్‌రావు స్వస్థలం పాత కరీంనగర్ జిల్లా. ఈయన ఏప్రిల్ 12, 1965లో జన్మించారు. ఎమ్మెస్సీ అగ్రికల్చర్ చదివారు. స్టేట్ సివిల్ సర్వీస్ నుంచి ఐఏఎస్‌గా బాధ్యతలను స్వీకరించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో అసిస్టెంట్ డెరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ నిజామాబాద్ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు.

త్వరలో అందుబాటులోకి వెల్‌నెస్ సెంటర్

ఈహెచ్ఎస్ సీఈవో పద్మ



జర్నలిస్టులు,టీఎన్‌జీవో నాయకులతో కలిసి భవనాన్ని పరిశీలిస్తున్న సీఈవో

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ : నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ఉద్యోగులు, జర్నలిస్టులు, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు సత్వర వైద్య సేవలందించేందుకు నిజామాబాద్ జిల్లాకేంద్రంలో త్వరలోనే వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభిస్తామని ఈహెచ్ఎస్ సీఈవో కల్వకుంట్ల పద్మ అన్నారు. నిజామాబాద్ కలెక్టరేట్‌లోని రెవెన్యూ అతిథి గృహం, ఎంసీఆర్‌హెచ్‌డీ ట్రావెంగ్ సెంటర్‌ను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ భవనం వెల్‌నెస్ సెంటర్‌కు అనుకూలంగా ఉందని, ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు, ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు 40వేల వరకు ఉన్నారని, వెల్‌నెస్ సెంటర్‌లో జ్వరం నుంచి క్యాన్సర్ వరకు వివిధ రోగాలకు చికిత్స, మందులు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. ఈ వెల్‌నెస్ సెంటర్‌లో అత్యాధునిక వైద్య పరికరాలు, వివిధ స్పెషలిస్టు వైద్యులు, ఒక జనరల్ మెడిసిన్ సర్జన్‌తో పాటు ఆయుర్వేద, హోమియో, యోగా సంబంధించిన వైద్యులు ఉంటారని తెలిపారు. రెవెన్యూ అతిథి గృహం అద్దెకు కాకుండా ఉచితంగా ఇవ్వాలని కోరారు. పనులు పూర్తిచేసి వీలైనంత త్వరగా వెల్‌నెస్ సెంటర్‌ను అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అంతకు ముందు ఈహెచ్ఎస్ సీఈవో కల్వకుంట్ల కవిత ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. టీఎన్జీవో అధ్యక్షుడు అలుక కిషన్, రెవెన్యూ అసోసియేషన్ సభ్యులతో కలిసి రెవెన్యూ భవనాన్ని పరిశీలించారు. సీఈవో వెంట కలెక్టరేట్ ఏవో శ్రీధర్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్, టీఎన్జీవో నాయకులు, రెవెన్యూ అసోసియేషన్ నాయకులు, కలెక్టర్ సీసీ విజయేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

జర్నలిస్టులకు నాణ్యమైన వైద్యం అందిస్తాం

ఈహెచ్‌సీ సీఈవో కల్వకుంట్ల పద్మ



ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతున్న ఈహెచ్‌సీ సీఈవో కల్వకుంట్ల పద్మ

వినాయక్‌నగర్: జర్నలిస్టులకు, ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు వెల్‌నెస్ సెంటర్ ద్వారా నాణ్యమైన వైద్యాన్ని అందిస్తామని ఈహెచ్‌సీ సీఈవో కల్వకుంట్ల పద్మ అన్నారు.జిల్లాకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు, ఉద్యోగులు తీవ్రంగా పోరాటం చేశారని, వీరి రుణం తీసుకోవడానికి సీఎం కేసీఆర్ ఆరోగ్యరీత్యా హెల్త్ కార్డులు జారీచేశారన్నారు. హైదరాబాద్, వరంగల్ నగరాల్లో వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభించినట్లు తెలిపారు. నిజామాబాద్‌లో త్వరలో ఏర్పాటు చేయడానికి భవనాన్ని పరిశీలించడానికి తాను జిల్లాకు వచ్చినట్లు చెప్పారు. జర్నలిస్టులకు డబ్బులు లేకున్నా హెల్త్‌కార్డు ఉంటే బలంగా ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్ గర్భిణులకు కేసీఆర్ కిట్టు అందిస్తున్నారని, అల్ట్రాసౌండ్, ఫిజియోథెరఫీ, కార్డియాలజీ, ఆర్థోపెడిక్, క్యాన్సర్ వంటి వ్యాధులకు చికిత్స, శస్త్రచికిత్సలు వెల్‌నెస్ సెంటర్ ద్వారా అందిస్తామని తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ దవాఖానలు మెరుగుపడ్డాయని, మెరుగైన సేవలు అందుతున్నాయని తెలిపారు. ఎవరూ హెల్త్‌కార్డులను మిస్‌యూజ్ చేయవద్దని సూచించారు. సమావేశంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్, సుభాష్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

నేడు జిల్లాలో పర్యటించనున్న ఎంపీ కల్వకుంట్ల కవిత

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ: జిల్లాలో శనివారం ఎంపీ కల్వకుంట్ల కవిత పర్యటించనున్నారు. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఆమె పాల్గొంటారు. ఉదయం 10.30గంటలకు డిచ్‌పల్లి మండలం కోరట్‌పల్లిలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య జయశంకర్ సార్ విగ్రహాన్ని ఆవిష్కరస్తారు. మధ్యాహ్నం 12గంటలకు బోధన్ రోడ్డులోని బైతుమాల్ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభిస్తారు. ఒంటి గంటకు రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో జరిగే ఉద్యోగుల కౌన్సిల్ సమావేశంలో పాల్గొని టీఎన్జీవో 2018 డైరీని ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం 2గంటలకు వంశీ ఇంటర్నేషనల్ హోటల్‌లో రాష్ట్ర మహిళా ఫుట్‌బాల్ టోర్నీ జర్సీని ఆవిష్కరిస్తారు. 4గంటలకు మాక్లూర్ మండలంలోని మాణిక్ బండార్ గ్రామంలో 'మన ఊరు-మన ఎంపీ' కార్యక్రమంలో ఎంపీ పాల్గొంటారు.

నేడు 'నమస్తే తెలంగాణ' సంక్రాంతి ముగ్గుల పోటీ

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలు ఇష్టపడే ముత్యాల ముగ్గుల పోటీలను 'నమస్తే తెలంగాణ' నిర్వహిస్తున్నది. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ మైదానంలో శనివారం ఉదయం 9గంటలకు ముత్యాల ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు 'నమస్తే తెలంగాణ' యంత్రాంగం ఏర్పాట్లు పూర్తిచేసింది. చుక్కల ముగ్గులను మంచి రంగుల్లో అందరినీ ఆకట్టుకునేలా వేసిన వారికి నగదు, ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నారు. తొలి బహుమతిగా రూ.5,000, ద్వితీయ బహుమతి రూ.3,000, తృతీయ బహుమతి రూ.2,000 నగదును అందిస్తారు. పాల్గొన్న మిగతా మహిళలకు కన్సోలేషన్ బహుమతులు ప్రదానం చేస్తారు. మహిళలు ముగ్గుల రంగులు వారే తెచ్చుకోవాల్సి ఉంటుంది. చుక్కల ముగ్గులకు ప్రాధాన్యత ఇచ్చి బహుమతుల ఎంపికను న్యాయనిర్ణేతలు నిర్ణయిస్తారు. న్యాయనిర్ణేతల నిర్ణయం ఫైనల్. పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతిని అందజేస్తారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఎంపీ కల్వకుంట్ల కవిత, విశిష్ట అతిథిగా మేయర్ ఆకుల సుజాత, జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ గడ్డం సుమన, ఎమ్మెల్సీ వీజీ గౌడ్, మిషన్ భగీరథ వైస్ చైర్మెన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బిగాల గణేశ్ గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్, ఆశన్నగారి జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే షకీల్ అమీర్, ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి హాజరు కానున్నారు. అతిథుల చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేస్తారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే





ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గోవింద్‌పల్లి సర్పంచి, నాయకులు, ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న అంగన్‌వాడీ సీడీపీవో డెబోరా, పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

ధర్పల్లి: గ్రామాల అభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండలంలోని గోవింద్‌పల్లి గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గుడితండా నాయకులు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యేను శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పలు సమస్యలు విన్న ఎమ్మెల్యే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బంగారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పాటుపడుతున్న సీఎం కేసీఆర్, ఎంపీ కల్వకుంట్ల కవితల సహకారంతో నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. మండల కేంద్రానికి చెందిన కుర్మగొల్ల సంఘం నాయకులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో మండల రైతు సమితి అధ్యక్షుడు పీసు రాజ్‌పాల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ జియర్ కిశోర్‌రెడ్డి, గోవింద్‌పల్లి సర్పంచి సుమలత, రవి, గోవింద్‌పల్లి వీడీసీ సభ్యులు, టీఆర్‌ఎస్ నాయకులు ప్రవీణ్, గంగాధర్, రాజు, నరేందర్, తండా పెద్దలు సక్రియనాయక్, కిసాన్‌నాయక్, గోవింద్, తులసీరాం పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు పలువురి శుభాకాంక్షలు

నిజామాబాద్ రూరల్: ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రూరల్ అండ్ అర్బన్ అంగన్‌వాడీ సీడీపీవో డెబోరా, అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ నాయకురాలు సువర్ణ, ఆర్‌ఎస్ అధ్యక్షులు ముస్కె సంతోష్, ముత్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శి అంకల గంగాధర్, నాయకులు సరిచంద్, సర్పంచి భీంసింగ్ ఉన్నారు.

ఎమ్మెల్యే చొరవతో కార్మికుల సమస్య పరిష్కారం

పనిలేక ఉపాధి కోసం అల్లాడి పోతున్న మండలంలోని మల్కాపూర్ (ఏ) గ్రామ వడ్డెర కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక చొరవ చూపారు. ఫలితంగా వడ్డెర కార్మికులు రాళ్లను కంకరకొట్టి తద్వారా ఉపాధి పొందడానికి అవకాశం ఏర్పడినట్లయింది. మల్కాపూర్ గ్రామ శివారులోని కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన 20వ ప్యాకేజీ పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నో తరాల నుంచి బండరాళ్లను కంకర కొట్టి తద్వారా వచ్చిన ఆదాయంతో తమ కుటుంబాలను పోషించుకుంటు వస్తున్నామని గ్రామంలోని 70 కుటుంబాలు వడ్డెర కార్మికులు ఇటీవల పలుమార్లు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందించి కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీరింగ్ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. తవ్వకాల్లో బయటపడిన రాళ్లను వడ్డెర కార్మికులకు ఇచ్చి వారి వృత్తి ద్వారా ఉపాధి పొందేలా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వడ్డెర సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ యువ కార్మిక నాయకులు రవి, గురురాజ్, వెంకటరాజు, గోపి ఉన్నారు.

సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

మోపాల్: మండలంలోని బోర్గాం గ్రామంలో ఉన్న సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంకష్ట చతుర్థి ప్రత్యేక పూజల అనంతరం గుడి కమిటీ రూపొందించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఆలయ కమిటీలు ఎమ్మెల్యే దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి, జడ్పీటీసీ పుప్పాల శోభ, మాజీ జడ్పీటీసీ సంజీవ్‌రెడ్డి, సర్పంచి చిలుక సాయిలు, సొసైటీ చైర్మన్ శేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, చిట్టి సాయిరెడ్డి, ఎర్రన్న, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

వివరాలు 'ఆన్‌లైన్'లో పొందుపర్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఆర్వో వినోద్‌కుమార్

ధర్పల్లి: భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా చేపట్టిన సర్వేలో గుర్తించిన ప్రభుత్వ భూవివరాలను ఆన్‌లైన్‌లో ఎలాంటి తప్పులు లేకుండా పక్కాగా నమోదు చేయాలని ఆర్డీవో, ఇన్‌చార్జి డీఆర్వో పి.వినోద్‌కుమార్ రెవెన్యూ అధికారులకు సూచించారు. శుక్రవారం భూ సర్వే రికార్డుల తనిఖీకి ప్రత్యేక టీం సభ్యులతో వచ్చిన ఆయన మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో రెవెన్యూ భూసర్వే రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వేలో చేసిన తప్పిదాలపై ఆర్డీవో వీఆర్వోలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములకు ఒక్కో దానికి ఒక్కో ప్రత్యేకమైన(యూనిక్) కోడ్‌ను కేటాయించాలని సూచించారు. సర్వేతో రైతుల భూసమస్యలు పరిష్కారమవుతున్నాయని అన్నారు.

అసైన్‌మెంట్ భూమి లెక్కాను పక్కాగా తేల్చాలి

రెవెన్యూ అధికారులు, వీఆర్వోలతో ఆర్డీవో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి వారికి సర్వే ఆన్‌లైన్ నమోదుకు సంబంధించి దిశానిర్దేశం చేశారు. మండలంలోని ప్రభుత్వం రైతులకు అందించిన పరంపోగు భూవివరాలను పకడ్బందీగా ఆన్‌లైన్ నమోదు చేయాలని సూచించారు. భూమికి మించిన పట్టాలున్న వాటిని గుర్తించి రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక బృందం సభ్యులు అనిల్‌కుమార్, సోహైల్‌పర్వేజ్, తహసీల్దార్ ఎం.రమేశ్, డీటీ మధు, ఆర్.ఐ.శ్రీనివాస్, వీఆర్వోలు పాల్గొన్నారు.

నేడు కోరట్‌పల్లికి ఎంపీ కవిత రాక

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: మండలంలోని మారుమూల గ్రామమైన కొరట్‌పల్లి గ్రామంలో నిర్మించిన తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ సార్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జాగృతి అధినేత్రి, పార్లమెంట్ సభ్యురాలు కల్వకుంట్ల కవిత రానున్నారని సర్పంచి చెమ్మెటి భాగిర్త, టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు చిరంజీవి తెలిపారు. అనంతరం గ్రామంలో మిషన్ కాకతీయ చెరువులు పూడిక తీత పనులు ప్రారంభించి బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ వి.గంగాధర్ గౌడ్ హాజరవుతారని అన్నారు.

పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలి

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: పార్టీ పటిష్ఠతకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యు, రూరల్ ఇన్‌చార్జి గడ్డం ఆనంద్ రెడ్డి కోరారు. మండలంలోని మెంట్రాజ్‌పల్లి శివారులోని దివంగత కేశ్‌పల్లి గంగారెడ్డి ఫాం హౌస్‌లో నియోజకవర్గంలోని ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. నాయకులు పెద్దొల్ల గంగారెడ్డి, నక్క రాజేశ్వర్, మేక బాగారెడ్డి, కేపీ రెడ్డి, కళాశారద రవీందర్ గౌడ్, నాయుడు రాజన్న, ముత్యం రెడ్డి, లింబాగౌడ్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస యాదవ్, అప్కారి రాజన్న, రేఖ లక్ష్మణ్, సర్దార్ నాయక్, సాయన్న, వెంకట్ రెడ్డి, దుర్గేశ్, పాల్తీ గంగాదాస్, పవన్‌కుమార్, విఠల్, తాడేపు గంగారాం, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రామసభలు

జక్రాన్‌పల్లి: మండలంలోని మునిపల్లి, నారాయణపేట్, కొలిప్యాక్, చింతలూర్ గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు బాయి సాయన్న, అల్లూరి భాస్కర్‌రెడ్డి, వెంపల్లి సుశీల, గుద్దెటి శోభ అధ్యక్షతన శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో బ్రహ్మానందం, ఎంపీటీసీలు బాయి లింబన్న, కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ హుస్సేన్, కవిత, డీకొండ శ్రీనివాస్, సునీత, కార్యదర్శులు రాజేశ్వర్, రమణ స్వామి, కృష్ణయ్య, ఉప సర్పంచులు రమేశ్, గంగారాం, శ్రీనివాస్ గౌడ్, లింబన్న, అధికారులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హుస్సేన్‌నగర్‌లో..

సిరికొండ: మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామంలో గ్రామ సభ నిర్వహించిన్లు తహసీల్దార్ వీర్‌సింగ్ తెలిపారు. గ్రామంలో రెవెన్యూ భూ రికార్డుల సమస్యలు లేకుండా పూర్తిగా సరి చేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచి సాయమ్మ, వీఆర్వో ప్రణిత, టీఆర్‌ఎస్ నాయకులు బాబురావు, చిన్నారెడ్డి, గంగారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

గౌరారంలో..

ఇందల్వాయి: మండలంలోని గౌరారం గ్రామంలో గ్రామసభ నిర్వహించినట్లు ఎంపీపీ ఇమ్మడి గోపి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి ఇమ్మడి లక్ష్మి, కార్యదర్శి సంధ్యారాణి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

సీతాయిపేట్‌లో..

ధర్పల్లి: మండలంలోని సీతాయిపేట్‌లో సర్పంచి చెప్యాల భూమేశ్ అధ్యక్షతన శుక్రవాం గ్రామ సభ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగరాజు, ఉప సర్పంచి గాధబోయిన రాములు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గొల్ల, కుర్మలకు గొర్ల పంపిణీ



లబ్ధిదారులకు గొర్లను పంపిణీ చేస్తున్న సర్పంచి

జక్రాన్‌పల్లి: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గొల్ల, కుర్మల లబ్ధిదారులకు మంజూరైన 13 యూనిట్ల గొర్లను సర్పంచి గాండ్ల భూమిక శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ.. ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మమత, ఉప సర్పంచి నిట్ శేఖర్, గొల్ల, కుర్మ, యాదవ సంఘం సభ్యులు సాయన్న, పంపన్న, కొమురయ్య, మహిపాల్, సాగర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీపీ

ఇందల్వాయి: మండలంలోని దేవుని తండాలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీపీ ఇమ్మడి గోపి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేవారు. పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని లేదంటే చర్యలు తప్పవని నిర్వాహకులను హెచ్చరించారు. విద్యార్థులతో మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది ఉన్నారు.

బోరుబావుల పరిశీలన

మండలంలోని డొంకల్, గౌరారం, గ్రామ పంచాయతీల పరిధిలోని దేవుని తండా, బోడ్య తండాలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్తుతో పనిచేసే బోరుబావులను ఎంపీపీ ఇమ్మడి గోపి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఇందల్వాయి మండలానికి రెండు సోలార్ మినీ ప్లాంట్లు మంజూరయ్యాయని అన్నారు. సర్పంచి ఇమ్మడి లక్ష్మి, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మాలావత్ మోహన్ నాయక్, హరిసింగ్ ఉన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



పశువులకు టీకాలు వేస్తున్న సర్పంచి

జక్రాన్‌పల్లి: మండలంలోని బ్రాహ్మణపల్లి, తొర్లికొండ గ్రామాల్లో శుక్రవారం పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లిలో 365 గేదెలకు, 122 ఆవులకు, తొర్లికొండలో 428 గేదెలకు, 234 ఆవులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారిణి శిరీష తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు గాండ్ల భూమిక, మంజుల, ఎంపీటీసీ లు మమత, రాజశేఖర్, ఉప సర్పంచులు నిట్ శేఖర్, ములుగు భాస్కర్, గ్రామ కమిటీ సభ్యులు, పశువైద్య సిబ్బంది భూమయ్య, అశోక్, అరుణ్, రాజ్‌కుమార్, బాబు, బాజన్న పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచి గంగానీల

సిరికొండ: మండలంలోని రావుట్ల గ్రామంలో సీసీ రోడ్డు పనులకు సర్పంచి దైడి గంగానీల శుక్రవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ. 5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను చేపట్టామన్నారు. ఉప సర్పంచి తోట పెద్ద రాజన్న, టీఆర్‌ఎస్ నాయకుడు సంజీవ్, వార్డు సభ్యులు బాశెట్టి గంగాధర్, మేర భాగ్య, నర్సాగౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్ఐ బదిలీ

ఇందల్వాయి: మండల ఆర్ఐ షఫీయుద్దీన్ శుక్రవారం బదిలీ అయినట్లు తహసీల్దార్ సుధాకర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఆర్ఐగా చీఫ్ కమిషనర్ ల్యాండ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్ కార్యాలయం నుంచి ఎ. చంద్ర మోహన్ త్వరలో బాధ్యతలు తీసుకుంటారని అన్నారు. షఫీయుద్దీన్ నిజామాబాద్ తహసీల్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

అన్ని వార్డుల్లో పారిశుధ్య పనులు

శక్కర్‌నగర్ : స్వచ్ఛ సర్వేక్షణ్ పథకంలో భాగంగా పట్టణం లోని అన్ని వార్డుల్లో పారిశుధ్య పనులు చేయిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, కమిషనర్ అజ్మీరా స్వామి నాయక్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్ పథకంలో భాగంగా బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం మున్సిపల్ కార్యాలయం నుంచి మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, కమిషనర్ అజ్మీరాస్వామి నాయక్‌తో పాటు సిబ్బంది, స్థానిక నాయకులు ర్యాలీని కొనసాగించారు. ఇండ్లల్లో తడి, పొడి చెత్తను వేరు చేయాలని వివరించారు. పట్టణంలోని 10 వార్డుల్లో బీఫ్ విక్రయాలను పరిశీలించడంతో పాటు, వ్యాధులు ప్రబలకుండా, మాంసం శుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలని వారు అవగాహన కల్పించారు. కొన్ని కాలనీల్లో బహిరంగ మలమూత్ర విసర్జనకు వెళ్తున్న వారికి అవగాహన కల్పించారు. రాబోయే రోజుల్లో బహిరంగ మలమూత్ర విసర్జన చేసే వారిపై చర్యలు చేపట్టేందుకు మున్సిపల్ శాఖ చర్యలు చేపడుతోందని చైర్మన్, కమిషనర్ అజ్మీరా స్వామినాయక్ పలువురికి అవగాహన కల్పించారు. పట్టణంలో పారిశుధ్య పనులు అన్ని వార్డుల్లో జరిపిస్తున్నామని అన్నారు. ఈ పారిశుధ్యాన్ని పరిరక్షించేందుకు ప్రజలు సహకరించాలని వారు ప్రజలకు సూచించారు. ఈ విషయం ప్రజలు గుర్తించాలని వారు ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో డీఈఈ లింగంపల్లి శివానందం, ఏఈ రఘు, శ్రీనివాస్, నాయకులు రాజాగౌడ్, ధూప్‌సింగ్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


బోధన్ మున్సిపాలిటీ నుంచి ప్రారంభమైన అవగాహన ర్యాలీ

మరుగుదొడ్డి నిర్మించుకోవాలని తీర్మానం

బోధన్ రూరల్ : గ్రామాల్లో ఇంటింటికీ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని గ్రామసభలో తీర్మానం చేశారు. బోధన్ మండలంలోని సిద్ధాపూర్, సాలూర క్యాంప్, మావందికుర్దు, కల్దుర్కి, ఖండ్‌గామ్ గ్రామాల్లో సర్పంచుల అధ్యక్షతన శుక్రవారం గ్రామ సభలను నిర్వహించారు. పెంటకలాన్‌లో సర్పంచి గంగామణి అధ్యక్షతన గ్రామ సభలను నిర్వహించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సంజీవ్‌కుమార్, మాజీ సర్పంచి లక్ష్మయ్య, గ్రామస్తులు పులేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత


బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న దృశ్యం

బోధన్ రూరల్ : మండలంలోని సంగం గ్రామానికి చెందిన గంగారామ్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరైంది. టీఆర్‌ఎస్ బోధన్ మండల అధ్యక్షుడు సంజీవ్‌కుమార్ రూ.24 వేల చెక్కును బాధిత కుటుంబానికి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ సంగం గ్రామ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, సిరాజ్, దత్తుపటేల్, హన్మంత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

బోధన్ రూరల్ : మహిళా సంఘాలు తీసుకున్న స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ ఏపీఎం ముఖీమ్ అన్నారు. బోధన్ మండల పరిషత్ కార్యాలయం వెనుక ఉన్న ఐకేపీ కార్యాలయంలో వర్ని, కోటగిరి, బోధన్ మండలాలకు సంబంధించిన గ్రామ సంఘాల అధ్యక్షురాలు, వీవోఏలతో స్త్రీనిధి రుణాలపై శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సంఘాలు తీసుకున్న స్త్రీనిధి రుణాలను ఆదాయం వచ్చే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎంలు వెంకటేశం, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బోధన్ రూరల్ : బోధన్ మండలంలోని హున్సా గ్రామానికి చెందిన బోధన్ మాజీ ఎంపీపీ ఇస్లాంపూర్ గంగాజీశంకర్ గత కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో శుక్రవారం బాధిత కుటుంబానికి మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట బోధన్ ఎంపీపీ బెల్లిడిగా గంగాశంకర్, ఎడపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌యాదవ్, కిశోర్, గణపతిరెడ్డి, హున్సా ఎంపీటీసీ శంకర్, మందర్న రవి, శివరాజ్‌పటేల్, మాజీ ఎంపీటీసీ గంగారాం, ఖాజాపూర్‌అశోక్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు

వర్ని : మండలంలోని మోస్రా గ్రామ సొసైటీలో సహకార సంఘం సభ్యులు శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం లావాదేవీలను సమావేశంలో చర్చించుకున్నారు. అనంతరం ఇటీవల మృతి చెందిన రుద్రూర్ మండల రైతు సమన్వయ కర్త ఐ.సాయిలు ఆత్మకు శాంతి చేకూరాలని సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పంట పొలాలకు 24 గంటల కరెంట్ ఇస్తున్నందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పిట్ల శ్రీరాములు, సర్పంచ్, సంఘం సభ్యులు రైతులు ఉన్నారు.

తాడ్‌గామలో సివిల్ రైట్స్‌డే..

నవీపేట : మండల కేంద్రంలో స్థానిక తాడ్‌గామ కాలనీలో శుక్రవారం సివిల్ రైట్స్‌డే (పౌరహక్కుల దినోత్సవం)ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎస్సై నరేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. సివిల్ రైట్స్‌డే ప్రాధాన్యతను వివరించి చెప్పారు. కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ లక్ష్మణ్, వీఆర్వో దేవరాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

వర్ని : వర్ని, రుద్రూర్ మండలాల్లోని అంబం ప్రాథమిక పాఠశాల, మోడల్ స్కూల్ కోటయ్య క్యాంపు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల జాకోరాను ఆర్‌వీఎం అధికారి సంజీవ్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో నిర్వహిస్తున్న 3హర్స్ ప్రోగ్రామ్, మధ్యాహ్న భోజన పథకం, ఉపాధ్యాయుల, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. 10వ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులపై సమీక్ష నిర్వహించారు. ఆయన వెంట ఎంఈవో శాంతాకుమారి ఉన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే 'ప్రక్షాళన'


హెగ్డోలిలో రైతుకు 1బీ అందజేస్తున్న దృశ్యం


అక్బర్‌నగర్‌లో..

కోటగిరి : రైతుల ఇబ్బందులను తొలగించడానికి సీఎం కేసీఆర్ రెవెన్యూ భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టారని హెగ్డోలి సర్పంచి బసవ్వ అన్నారు. శుక్రవారం మండలంలోని హెగ్డోలి గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ ఏర్పాటు చేసి మాట్లాడారు. భూ రికార్డుల ప్రక్షాళనతో రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఈ సర్వే ఆధారంగానే మే నుంచి పంట పెట్టుబడి కోసం ప్రభుత్వం రెండు పంటలకు 8 వేల చొప్పున ఇవ్వనుందన్నారు. ఈ సందర్భంగా 1బీలను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ విఠల్, వీఆర్వో పోశెట్టి, రైతులు గంగాధర్, అర్జున్, సాయిలు, హన్మాండ్లు, ఆయా శాఖల సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

అక్బర్‌నగర్‌లో..

రుద్రూర్ : మండలం అక్బర్‌నగర్ గ్రామంలో శుక్రవారం రైతులకు 1బీలను సర్పంచి పంపిణీ చేశారు. ప్రభుత్వం ఇటీవల చేపట్టిన రెవెన్యూ భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి అయిన సందర్భంగా రైతులకు 1బీలను అందజేశారు. తప్పులను సరిచేసి పట్టాపాసు పుస్తకం అందజేస్తారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచి రామాగౌడ్, సంజీవ్, రెవెన్యూ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక నిర్మాణానికి శంకుస్థాపన


శ్మశాన వాటిక నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

ఎడపల్లి : ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో శుక్రవారం శ్మశాన వాటిక నిర్మాణానికి ఎంపీపీ రజితాయాదవ్ భూమిపూజ చేశారు. గ్రామంలో శ్మశాన వాటిక నిర్మాణానికి ఎమ్మెల్యే షకీల్ రూ.12లక్షలను మంజూరు చేశారు. కార్యక్రమంలో సర్పంచితో పాటు ఎంపీటీసీ పరిగె అనితా సాయిలు, ఎంపీడీవో రమాదేవి, ఉపాధి హామీ టీఏ సాయిబాబా, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

టీఎంయూ నాయకుల ధర్నా

శక్కర్‌నగర్ : బోధన్ పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదుట తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారంలో భాగంగా శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సదరు సంఘం నాయకులు సంజీవ్‌రెడ్డి, మోబిన్, దయానంద్ మాట్లాడారు. ఆర్టీసీ కార్మికులకు రావాల్సిన పేస్కేలును వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్‌కే రావు, ఎస్వీరావు, రాజ్‌కుమార్, శ్రీనివాస్, ప్రకాశ్, గంగాధర్, శాహిద్, అఫ్సర్, ముకీం, నాయకులు పాల్గొన్నారు.

పహాణీల అందజేత

ఎడపల్లి : మండలంలోని ఠాణాకలాన్ గ్రామంలో శుక్రవారం భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమంపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులకు తహసీల్దార్ లత 1-బీ రికార్డుల పహాణీ పత్రాలను రైతులకు అందజేశారు. గ్రామంలో రికార్డులు సక్రమంగా లేనివారి భూములకు సంబంధించి విచారణ జరిపిన అనంతరం వారికి ఈ 1-బీ పహాణీలను అందజేశారు. మరణించిన వారిపేర ఉన్న భూములను వారి వారసుల పేర మార్పిడి చేసి వారికి పహాణీ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి అబ్బయ్య, ఎంపీటీసీ ఆకుల సురేశ్, వీఆర్వో పూల్‌సింగ్, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు గణపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సాయికుమార్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు


తిర్మలాపూర్ మాట్లాడుతున్న సర్పంచి గంగామణి

కోటగిరి : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే ప్రభుత్వం గ్రామసభలను నిర్వహిస్తుందని పొతంగల్ సర్పంచి గంట్ల గంగామణి అన్నారు. శుక్రవారం మండలంలోని కోటగిరి, కొడిచెర్ల, పొతంగల్ పంచాయతీ పరిధిలోని తిర్మలాపూర్‌లో సర్పంచి గంగామణి అధ్యక్షతన గ్రామసభ జరిగాయి. పొతంగల్ గ్రామంలో మరుగుదొడ్ల నిర్మించి ఏడాది గడిచినా బిల్లులు మంజూరు కాలేదని పలువురు లబ్ధిదారులు వాపోయారు. బిల్లుల గురించి సంబంధిత సిబ్బందికి పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి మరుగుదొడ్ల బిల్లులు చెల్లించాలని కోరారు. పలు అంశాలపై చర్చ జరిగింది. కార్యక్రమంలో కోటగిరి సర్పంచి హెచ్ స్వరూప, కొడిచెర్ల సర్పంచి ఈర్వంత్, వీఆర్వోలు బాలయ్య, విజయలక్ష్మి, కిష్టారెడ్డి, సంగ్రాంపటేల్, గంట్ల విఠల్, ఆయా శాఖల సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

వర్ని : కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలో రాత్రిపూట విధులు నిర్వహిస్తున్న వీఆర్‌ఏను ట్రాక్టర్‌తో ఢీకొట్టి హత్య చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని శుక్రవారం మండలంలోని వీఆర్‌ఏలు అందరూ కలిసి మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ హరిబాబుకు వినతి పత్రం అందజేశారు. హత్యకు గురైన వీఆర్‌ఏ కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

రెంజల్‌లో..

రెంజల్ : పిట్లం మండలంలో వీఆర్‌ఏగా విధులు నిర్వహిస్తున్న సాయిలుపై గురువారం ఇసుక మాఫియా నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు పోయి ఆయన కుటుంబం రోడ్డున పడిందని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తమ రక్షణ కల్పించాలని శుక్రవారం తహసీల్దార్ రేణుకా చౌహాన్‌కు మండల వీఆర్‌ఏలు వినతి పత్రం అందించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున సహాయం అందించి ఆదుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో గంగాధర్, నాగరాజు, శంకర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో..

ఎడపల్లి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం వీఆర్‌ఏలు ధర్నా నిర్వహించారు. పిట్లం మండలంలో ఇసుక మాఫియా వీఆర్‌ఏ సాయిలును హత్య చేయడాన్ని నిరసిస్తూ గ్రామ రెవెన్యూ సహాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం వీఆర్‌ఏలు తహసీల్దార్ లతకు వినతిపత్రం అందజేశారు. సాయిలును హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని హత్యకు పాల్పడ్డ వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ సంఘం మండలాధ్యక్షుడు అబ్బయ్య, నాగరాజు, శ్రవణ్, కరీం, మోహన్, పెద్దులు, సందీప్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్

ntnews.com ntnizamabad.com

అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి

ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పాస్టర్ అసోసియేషన్ సభ్యులు

ఆర్మూర్, నమస్తే తెలంగాణ : అన్ని వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని 49 చర్చిలకు రూ. కోటి మంజూరు చేయడంపై పాస్టర్లు శుక్రవారం హైదరాబాద్ తరలివెళ్లి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. 49 చర్చిలకు నిధుల కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రైస్తవుల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా క్రిస్మస్ పండుగను అధికారికంగా నిర్వహించడంతో పాటు, క్రిస్మస్ గిఫ్ట్ ప్యాక్‌లను అందించిందన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని మరో 35 చర్చిలకు నిధులు కేటాయిస్తానని పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు. హైదరాబాద్ తరలివెళ్లిన వారిలో ప్రభాకర్, ఆనంద్‌పాల్, యేసుదాస్, టైటస్, ఆశీర్వాదం, డేవిడ్, ధైవచిత్తం, సోర్‌బాబు, మధు, సీహెచ్. విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.


క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నందిపేట్ రూరల్ : టీఆర్‌ఎస్ ప్రభుత్వం క్రైస్తవుల సంక్షేమానికి కృషిచేస్తోందని కోట జాన్‌వెస్లీ అన్నారు. మండలంలోని వెల్మల్ గ్రామంలో చర్చి అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంపై క్రైస్తవులు హర్షం వ్యక్తం చేశారు. చర్చి ఆవరణలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఆలయాలు, మసీదులతో సమానంగా చర్చిల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, ఎంపీ కవిత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వెల్మల్ సీఎస్ఐ చర్చి పాస్టర్ ఏసుదాసు, కోట సదానందం, జనార్దన్, అరుణ్, దండు రఘు, దండు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

మారంపల్లి చర్చికి నిధుల మంజూరుపై హర్షం

మండలంలోని మారంపల్లి గ్రామంలోని చర్చి అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంపై మండల వైస్ ఎంపీపీ శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కశ్యప్ స్వాతిసింగ్

ఆర్మూర్ టౌన్ : పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ పాటుపడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కశ్యప్ స్వాతిసింగ్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని 5, 6,7, 22వ వార్డు పరిధిలోని సైదాబాద్, రాజారాంనగర్, టీచర్స్ కాలనీ, జిరాయత్‌నగర్‌లో గణేశ్, లక్ష్మి, దేవి మహిళా సంఘాలతో శుక్రవారం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కశ్యప్ స్వాతిసింగ్ మాట్లాడుతూ పరిసరాలు బాగుంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు కృషిచేయాల్సిందన్నారు. సమావేశంలో కౌన్సిలర్ గుద్దేటి రమేశ్, ఐకేపీ టీఎంసీ ఉదయ శ్రీ, సీవోలు రాజలింగం, సంతోష్, రిసోర్స్ పర్సన్లు, మహిళా సంఘాల సభ్యులుపాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఆర్మూర్, నమస్తే తెలంగాణ : తెలంగాణ జాగృతి జిల్లా కో కన్వీనర్ నూకల విజయ్‌కుమార్ తండ్రి ఇటీవల మరణించారు. ఆర్మూర్ నియోజకవర్గ ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ ఇన్‌చార్జి ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. అనంతరం సంతని మోహన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ పోతునర్సయ్య, ఆర్మూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మోత్కూరి లింగాగౌడ్, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు సంజయ్‌సింగ్‌బబ్లూ, టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కలిగోట గంగాధర్, కౌన్సిలర్లు పండిత్‌ప్రేమ్, మల్యాల రాజాబాబు, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ మధుకర్, జాగిర్దార్ శ్రీనివాస్, పింజ వినోద్, గెంట్యాల గణేశ్ తదితరులు ఉన్నారు.

త్వరలో వంతెన నుంచి రోడ్డు పనులు ప్రారంభం



భూమిని పరిశీలిస్తున్న అధికారులు

ఆర్‌అండ్‌బీ ఈఈ శ్రీనివాస్ రావు

నందిపేట్ : మండలంలోని ఉమ్మెడ పాత గ్రామం వద్ద గోదావరి నదిపై నిర్మిస్తున్న వంతెన నుంచి నందిపేట్ వరకు నిర్మించాల్సిన రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తామని ఆర్‌అండ్‌బీ ఈఈ సీహెచ్. శ్రీనివాస్ రావు అన్నారు. మండలంలోని ఉమ్మెడ, చౌడమ్మకొండూర్, బజార్ కొత్తూర్ శివారులలో రోడ్డు కోసం కేటాయించిన భూములను నిర్మల్ జిల్లాకు చెందిన ఆర్ అండ్ బీ ఇంజినీర్లు తహసీల్దార్ ఉమాకాంత్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మెడ శివారులో సుమారు 5 ఎకరాల భూమిని పరిగణలోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. రోడ్డు కోసం 100 ఫీట్ల వెడల్పుతో 10 కిలోమీటర్ల పొడవుతో మొత్తం 62 ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించామని తెలిపారు. భూములు నష్టపోయిన రైతులకు త్వరలోనే పరిహారం చెల్లిస్తామన్నారు. గోదావరి నదికి రెండు వైపులా రూ. 45 కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణం జరుగుతోందని, ఒక పక్కన 10 కిలోమీటర్లు రోడ్డు పూర్తయ్యిందని, మరోపక్క 10 కిలోమీటర్ల మేర నిర్మాణం జరగాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో డీఈ రవీందర్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షెడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నందిపేట్ : మండల కేంద్రంలోని పాతూర్ దుర్గాదేవి వద్ద నిర్మిస్తున్న షెడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగి రాములు మహరాజ్ ఇనుప పిల్లర్లకు పూజ చేసి పనులు ప్రారంభించారు. స్థానికులు, దుర్గాదేవి భక్తులు ఇచ్చిన విరాళాలతో షెడ్డు నిర్మాణం చేపట్టినట్లు దుర్గాదేవి కమిటీ సభ్యులు తెలిపారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ఆర్మూర్ టౌన్ : మండలంలోని ఆర్గూ గ్రామ రెవెన్యూ సహాయకులు తహసీల్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. అనంతరం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గోపాల్‌కు వినతిపత్రం సమర్పించారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని కారేగావ్ వీఆర్‌ఏ సాయిలు హత్యకు కారకులైన ఇసుక మాఫియాను కఠినంగా శిక్షించాలని కోరారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి రక్షణ కల్పించాలని కోరారు.

మాక్లూర్‌లో....

మాక్లూర్ : వీఆర్‌ఏలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరుతూ తహసీల్ కార్యాలయం ఎదుట గ్రామ రెవెన్యూ సహాయకుల మండల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ప్రసాద్‌కు ఆ సంఘం అధ్యక్షుడు గున్నం సంతోష్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంబాపూర్‌గ్రామంలో వీఆర్‌ఏ సాయిలును ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నందుకే హత్య చేశారన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో తలారి కార్తిక్, సయ్యద్ జాఫర్, సౌజన్య, దిలీప్, సిలార్ హైమద్, బేగరి రాజేశ్వర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్ ఆర్‌ఐకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మూడు గ్రామాల్లో గ్రామ సభలు

మాక్లూర్ : మండలంలోని ముల్లంగి(బి), మాక్లూర్, ముత్యంపల్లి, మానిక్‌బండార్ గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. కార్యదర్శులు గ్రామ పంచాయతీ ఆదాయ-వ్యయాలను చదివి వినిపించారు. గ్రామంలో చేపట్టిన, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై గ్రామ ప్రజల సమక్షంలో ఈవోపీఆర్డీ సురేందర్ చర్చించారు. కార్యక్రమంలో సర్పంచులు బూరోల్ల రజిత, బేగరి సత్తెమ్మ, పడాల సాయమ్మ, ఆకుల రాంకిషన్, ఎంపీటీసీలు హైమద్, దేవి రాయిసింగ్, కార్యదర్శులు రామకృష్ణ, సిద్దార్థ బూరోల్ల అశోక్, బీరెల్లి రమణారావు, కాచర్ల లక్ష్మీనారాయణ, రాజ్‌మల్లయ్య, సాయిలు, అంగన్‌వాడీ టీచర్లు భాగ్య, నసీమా, రజిత, అంజలి, స్రవంతి, ఈజీఎస్ ఎఫ్ఏ జయ, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు 'మన ఎంపీ -మన ఊరు'



సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ నాయకులు

మాక్లూర్ : మండలంలోని మానిక్‌బండార్‌లో మన ఊరు-మన ఎంపీ కార్యక్రమం శనివారం నిర్వహించనున్నట్లు టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మాస్త ప్రభాకర్ తెలిపారు. టీఆర్‌ఎస్ నాయకుడు ఆకుల రజనీశ్ నివాసంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మాక్లూర్ మండల అభివృద్ధికి ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి కృషిచేస్తున్నారన్నారు. బంజారా భవన్‌కు ఎమ్మెల్యే రూ. 50 లక్షలు మంజూరు చేశారని గుర్తుచేశారు. బంజారా భవన్ నిర్మాణానికి ఎంపీ కల్వకుంట్ల శనివారం భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి టీఆర్‌ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో టీఆర్‌ఎస్ నాయకులు ఆకుల రజనీశ్, డీసీసీబీ డైరెక్టర్ పీర్‌సింగ్ నాయక్, నాయకులు పురుషోత్తం, చందర్ నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ గణపతినాయక్, రమణాగౌడ్, రాజేందర్, సురేశ్, సాయి, దత్తు, బలరాం తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో ఢిల్లీ బృందం పర్యటన

ఆర్మూర్ టౌన్ : ఆర్మూర్ పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర బృందం సభ్యులు రెండో రోజు పట్టణంలో శుక్రవారం పర్యటించారు. ముగ్గురు సభ్యులు వేర్వేరుగా పట్టణంలో పర్యటించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి స్వచ్ఛ సర్వేక్షణ్ అమలు తీరు తెలుసుకొని మార్కులు వేశారు. నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తామన్నారు.

ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా

ఆర్మూర్ టౌన్ : తెలంగాణ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆర్మూర్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, కార్మికులు శుక్రవారం ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపట్టారు. ఈయూ రాష్ట్ర కార్యదర్శి అహ్మద్, డిపో కార్యదర్శి అర్గుల్ రమేశ్ మాట్లాడుతూ ఆర్టీసీని నిర్వీర్యం చేసే బిల్-2017ను కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో గ్యారేజ్ కార్యదర్శి సతీశ్, అసిస్టెంట్ కార్యదర్శులు బాలాజీ, గోవర్ధన్, మల్కన్న, రఫీ, మహమూద్, కెఎస్. నారాయణ, ఎంపీ కుమార్, దామోదర్, మెకానిక్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలిగా బండి సునీత

ఆర్మూర్ రూరల్ : బీజేపీ మహిళా మోర్చా ఆర్మూర్ మండల అధ్యక్షురాలిగా బండి సునీతను నియమించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు భూమేశ్ శుక్రవారం తెలిపారు. ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి సునీతకు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రోహిత్‌రెడ్డి, గంగామోహన్, ముత్యంరెడ్డి, సుంకరి వినోద్, రాజేందర్, సుభాష్, ఈదన్న తదితరులు పాల్గొన్నారు.

రేపు వధూవరుల పరిచయ వేదిక

నందిపేట్ : జిల్లా కేంద్రంలో ఈ నెల 7న పద్మశాలీ వధూవరుల పరిచయ వేదికను నిర్వహించనున్నట్లు పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు మాన్పూర్ భూమేశ్వర్ తెలిపారు. నిజామాబాద్‌లోని వినాయకనగర్‌లో విజయలక్ష్మి గార్డెన్‌లో ఉదయం 11 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. వధూవరుల పరిచయ వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే రోజు ముందుగా వధూవరులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఎలాంటి రుసుము చెల్లించే అవసరం లేదన్నారు. పద్మశాలీ కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బాల్కొండ

ntnews.com ntnizamabad.com

ఘనంగా అయ్యప్ప మాసోత్సవ వేడుకలు

బాల్కొండ : మండల కేంద్రంలోని అయ్యప్ప మణికంఠ సన్నిధాన క్షేత్రంలో అయ్యప్ప మాసోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ పురోహితులు మారుతి జోషి, గణేశ్ జోషి స్వామివారికి అర్చనలు, అభిషేకాలు, పడిపూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బాల్కొండ సర్పంచి గంగాధర్, ఆలయ కమిటీ చైర్మన్ సీహెచ్. కిషన్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగాగౌడ్, మెడికల్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తి దారుల సంఘాలు ఏర్పాటు



సమావేశంలో మాట్లాడుతున్న ఐకేపీ సీసీ కుంట శ్రీనివాస్

భీమ్‌గల్ : మహిళా సంఘాల సభ్యులతో రైతు ఉత్పత్తి దారుల సంఘాలను ఏర్పాటు చేయనున్నట్లు ఐకేపీ సీసీ కుంట శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మహిళా సంఘాల సభ్యులతో ఆయన శుక్రవారం సమావేశం నిర్వహించి రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. 15 మంది సభ్యులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఎకరం నుంచి ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న వారిని సభ్యులుగా తీసుకుంటామన్నారు. సంఘాల సభ్యులు రైతులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం, విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు మట్టి నమూనాలను సేకరించి అందులో ఏఏ పంటలు పండించాలో అవగాహన కల్పిస్తారన్నారు. ప్రతి గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో వీవో అధ్యక్షురాలు లక్ష్మి, సీఏ కవిత తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష అట్టలు పంపిణీ



పరీక్ష అట్టలను పంపిణీ చేస్తున్న యూత్ సభ్యులు

భీమ్‌గల్ : మండలంలోని కస్తూర్బా పాఠశాలకు చెందిన విద్యార్థులకు శుక్రవారం పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ యువజన నాయకుడు నాగేంద్ర పుట్టినరోజును పురస్కరించుకొని నాగేంద్ర యూత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మానసిక దివ్యాంగుల విద్యాలయంలో కేట్‌కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో యువసేన సభ్యులు శ్రీరాం రవి, శ్యాం, రూపక్, వంశీ, కన్నా తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం... సీఎంఆర్ఎఫ్

R = $\sqrt{3^2 + 5^2 + 2.3.5\ cos60}$

R = ≠ units

4) $\bar{A} = i + j$ what is the angle between the vectors and x - axis

A) $\bar{A} = i + j$

If α is the angle made with x - axis



Tanα = $\frac{AY}{AX}$ = 1 $\boxed{\alpha = 45^o}$

5) If $\bar{P} = 2i + 4j + 14K$ and $\bar{Q} = 4i + 4j + 10K$. Find the magnitude of $\bar{P} + \bar{Q}$?

A) $\bar{P} + \bar{Q} = (Q + 4)i + (4 + 4)j + (10 + 14)K$

$\bar{P} + \bar{Q} = 6i + 8j + 24K$

Magnitude of P + Q = $|\bar{P} + \bar{Q}|$

= $\sqrt{36 + 64 + 576}$

= $\sqrt{676}$

= 26 units

6) Can vector of magnitude zero have non zero components?

A) A vector of magnitude zero cannot have non zero components magnitude of a vector is,

If $\bar{a} = axi + ayj + az\bar{K}$ then its magnitude is

$a = \sqrt{a^2x + a^2y + a^2z}$ Here $a = 0$ only when $ax = 0, ay = 0, az = 0$

7) What is the acceleration of a projectile at the top of its trajectory ?

A) Acceleration of a projectile at the top of its trajectory is equal to acceleration due to gravity (g) .

8) When two right angled vectors of magnitude 7 units and 24 units combine, what is the magnitude of their resultant?

A) Let $|\bar{P}| = 7$ $|\bar{Q}| = 24$

Given , angle between $\bar{P}$ and $\bar{Q}$, $\theta = 90^o$

Magnitude of their resultant,

R = $\sqrt{P^2 + Q^2 + 2PQcos\theta}$

R = $\sqrt{7^2 + 24^2 + 2\cdot7\cdot24cos90^0}$

R = $\sqrt{625}$

R = 25 units

ఇందూరు సిటీ

ntnews.com ntnizamabad.com

నగరంలో ఓడీఎఫ్ బృందం

నిజామాబాద్ అర్బన్/ నమస్తే తెలంగాణ: నగరాన్ని వంద శాతం ఓడీఎఫ్‌గా ప్రకటించిన నేపథ్యంలో అది అమలవుతున్న తీరును పరిశీలించేందుకు కేంద్ర బృందం జిల్లా కేంద్రానికి చేరుకుంది. అధికారులెవరికి సమాచారం లేకుండానే నగరంలో పర్యటన ప్రారంభించింది. నగర పాలక సంస్థ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు రిపోర్టుల ఆధారంగా పరిశీలన ప్రారంభించారు. శనివారం జిల్లా కేంద్రంలో పర్యటించాల్సి ఉండగా ఒక రోజు ముందే వారు నగరానికి రావడంతో కార్పొరేషన్ అధికారులు అప్రమత్తమయ్యారు. కమిషనర్ జాన్ శామ్‌సన్ ఆదేశాల మేరకు ఎస్‌ఈ బాలముని నగరంలో ఓడీఎఫ్‌పై అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఓడీఎఫ్ మీద చాలా బ్యానర్లు ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన బ్యానర్లను ఇప్పటి వరకు తీసుకోవడం జరుగలేదని, సైట్‌ల మీద ఓడీఎఫ్ కంట్రోల్ కావడం లేదని అన్నారు. రేపు ఓడీఎఫ్ టీమ్ జిల్లాకు వస్తున్నారని మీరు చూపించే ఘటనలు ఇవేనా అని కార్పొరేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓడీఎఫ్ బృందం జిల్లా కేంద్రానికి చేరుకుందని వారు రహస్య ప్రదేశాల్లో పర్యటిస్తున్నారని, శనివారం ఉదయం నుంచి ఓడీఎఫ్ ప్రదేశాలను పరిశీలిస్తారన్నారు. సిబ్బంది తమ ఏరియాల్లో జాగ్రత్తగా పరిశీలన చేసుకోవాలని ఆదేశించారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో రాజేశ్

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ: నగరంలోని డీఈవో కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీ, క్యాలెండర్‌ను జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేశ్ శుక్రవారం ఆవిష్కరించారు. పదో తరగతి ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిచేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యానంద్, శకుంతల, సోమేశ్వర్లు, సాయన్న, లింగన్న, ప్రేమ్‌లాల్, బాల్‌రాజ్, శ్రీనివాస్, హరిలాల్ పాల్గొన్నారు. అదే విధంగా తెలంగాణ గెజిటెడ్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను జిల్లా విద్యాధికారి రాజేశ్ ఆవిష్కరించారు. విద్యారంగ అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజ్‌గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహన్, కోశాధికారి సురేశ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లక్ష్మీనర్సయ్య, నరేశ్, ద్రుపది కుమార్, సీతయ్య, నరేందర్, ఆనంద్, డీసీసీబీ కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు. తెలంగాణ గణిత ఫోరం జిల్లా క్యాలెండర్‌ను డీఈవో రాజేశ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి చంద్రశేఖర్, గణిత ఫోరం అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కాంతారావు, కన్వీనర్ సాయిలు, కార్యవర్గ సభ్యులు కృష్ణ, అ య్యప్ప, శ్రీను, సురేశ్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ నూతన క్యాలెండర్‌ను నిజామాబాద్ డీసీ లావణ్య శుక్రవారం ఆవిష్కరించారు. తెలంగాణలో వాణిజ్య పన్నుల శాఖ పన్నుల వసూళ్లలో నిజామాబాద్ డివిజన్ ముందంజలో ఉందని అన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు అరున్‌రెడ్డి, కార్యదర్శి శ్రీధర్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఇందిరా వసంత కుమారి, కోశాధికారి చంద్రహాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫిరాజీ, ఉద్యోగులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీసీ లావణ్య

ఎస్సీ సంఘాల నిర్మాణాన్ని బాధ్యతగా చేపట్టాలి





నిధుల మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే, లబ్ధిదారులకు చెక్కు, దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గణేశ్ గుప్తా, ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న సీఐ

నిజామాబాద్ అర్బన్/ నమస్తే తెలంగాణ: నగరంలో ఎస్సీ సంఘాల నిర్మాణాలను కార్పొరేటర్లు బాధ్యతగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అన్నారు. నగరంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఎస్సీ సంఘాలకు సీడీపీ నిధుల ప్రతాలను కార్పొరేటర్లకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వివిధ డివిజన్లలో పన్నెండు ఎస్సీ సంఘాలకు రూ. 5 లక్షల చొప్పున రూ. 60లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. కార్పొరేటర్లు దగ్గరుండి ఎస్సీ సంఘాలను నిర్మించాలన్నారు. మార్చి తర్వాత కొత్త బడ్జెట్ వస్తుందని దాంతో మరో పది సంఘాలకు కూడా నిధులు మంజూరు చేస్తామన్నారు. సమావేశాలు నిర్వహించుకోవడానికి, చిన్న చిన్న ఫంక్షన్లు చేసుకోవడానికి ఈ భవనాలు పనికొస్తాయని అన్నారు. స్థలాలు ఉన్న ప్రతి సంఘానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నగర ఆకుల సుజాత, ఫ్లోర్ లీడర్ మురళీ, పోతుల పురుషోత్తం, సిర్ప సువర్ణ, చంద్రకళ, సహదేవ్, నాయకులు నీలగిరి రాజు, దండ్రు చంద్రశేఖర్, బంగారు సాయిలు, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

నగరంలో 'మన ఎమ్మెల్యే మన ఇంటికి'

మన ఎమ్మెల్యే మన ఇంటికి కార్యక్రమంలో భాగంగా పలు డివిజన్లలో ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా శుక్రవారం పర్యటించారు. నగరంలోని 23, 22, 20, 19, 18, 16 డివిజన్లలో పర్యటిస్తూ కల్యాణలక్ష్మి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కులను, తనవంతుగా దుస్తులను, స్వీట్‌బాక్స్‌ను పంపిణీ చేశారు. అందజేశారు. ఎమ్మెల్యే వెంట మేయర్ ఆకుల సుజాత, కార్పొరేటర్లు ఉండ్ర చంద్రభూషణ్, గంగామణి, కనకం సుధా, సిర్ప సువర్ణ, రఘువీర్ సింగ్, ఫ్లోర్‌లీడర్ మురళీ, కోఆప్షన్ సభ్యురాలు పద్మ, టీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన సీఐలు

నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తాను నగర సీఐలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యేను గురువారం కలిశారు. రూరల్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై శ్రీధర్‌గౌడ్, ఆరో టౌన్ ఎస్సై లక్ష్మణ్ ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో నిజామాబాద్ జిల్లా చాత్తాద శ్రీవైష్ణవ సంఘం నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం సంఘ భవన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహాయం చేయాలని సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ ఆకుల సుజాత, జిల్లా అధ్యక్షుడు తిరుమల చక్రపాణి, రంగ ప్రకాశ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్ యువనేతల పుట్టిన రోజు వేడుకల్లో ఎమ్మెల్యే

నగరానికి టీఆర్‌ఎస్ యువ నాయకులు టీఆర్‌ఎస్ బిజినెస్ సెల్ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాధాని శ్రీధర్, టీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు చింతకాయల రాజు జన్మదిన వేడుకలు రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా నాయకులతో కేక్‌కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ ఆకుల సుజాత, ఐసీడీఎస్ ఆర్గనైజర్ బంగారు నవనీత, కార్పొరేటర్లు మురళీ, సిర్ప సువర్ణ, నాయకులు బంగారు సాయిలు, రాజేంద్రప్రసాద్, నేరెళ్ల అరుణ, యూత్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి మురళీ పాల్గొన్నారు.

కార్మికులు బీమా సౌకర్యం పొందాలి

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ: అర్హులైన భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్యాలయంలో సభ్యత్వ నమోదు చేయించుకొని ప్రభుత్వం ఇచ్చే బీమా సౌకర్యం పొందాలని టీఆర్‌ఎస్‌కేవీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. నగరంలో ఎంపీ క్యాంప్ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సమావేశం శుక్రవారం ఏర్పాటు చేసి మాట్లాడారు. అర్హులైన భవన నిర్మాణ కార్మికులు సంబంధిత లేబర్ కమిషనర్ ఆఫీసులో సభ్యత్వ రుసుము చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ నెల 15నుంచి అన్ని డివిజన్ స్థాయిలో టీఆర్‌ఎస్‌కేవీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి ప్రభుత్వం రూ. 6లక్షలు అందజేస్తుందన్నారు. పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు అంగవైకల్యం సంభవిస్తే రూ. 3లక్షల ఇన్సూరెన్స్ లభిస్తుందని, సాధారణంగా మృతి చెందిన కార్మికుడికి రూ. 80వేలు, పిల్లల పెళ్లి కానుకగా రూ. 50వేలు, ప్రసూతి సహాయం కింద కార్మికుడి భార్యకు రూ. 12 వేలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యూసుఫ్‌అలీ, అక్తర్, కలీల్, సుదర్శన్, సత్యనారాయణ, సాయిలు, రాజేందర్, అంజయ్య, గణేశ్, యాదగిరి, గంగాధర్, విజయ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విజయలక్ష్మి

న్యాయవాదుల ప్రయోజనాల కోసం నిరంతర కృషి



సమావేశంలో మాట్లాడుతున్న హరిమోహన్ రెడ్డి

నిజామాబాద్ లీగల్: న్యాయవాదుల ఆర్థిక, ఆరోగ్య, భద్రత, వృత్తిని కాపాడుకోవడం అనే నాలుగు ప్రధాన సమస్యల పరిష్కారం కోసం దీర్ఘకాలిక ప్రణాళికతో కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు హరిమోహన్‌రెడ్డి తెలిపారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవా సదన్‌లో శుక్రవారం నిర్వహించిన న్యాయవాదుల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. న్యాయవాద వృత్తికి ప్రమాదకరంగా తయారు చేసిన క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ సెక్షన్ 41/ఏ రద్దుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. న్యాయవాదులందరికీ ఉచిత ఆరోగ్య సేవలు అందించాలని, ప్రతి న్యాయవాదికి ఇండ్ల స్థలాలు కేటాయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించనున్నట్లు తెలిపారు. వేలాది మంది న్యాయవాదులతో సీఎం కేసీఆర్‌ను కలిసి న్యాయవాదులకు కలుగజేయాల్సిన ప్రయోజనాలను వివరించనున్నట్లు ఆయన తెలిపారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ధర్పల్లి రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. న్యాయవాదుల ప్రయోజనాలను నెరవేర్చుకోవడానికి రానున్న సంవత్సరాన్ని వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో బోధన్, కామారెడ్డి, ఎల్లారెడ్డి బార్ అసోసియేషన్ల అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు దేశాయ్, వెంకట్‌రాంరెడ్డి, గోపాల్‌రెడ్డి, పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆదర్శవంతంగా నిలవాలి




దత్తత పత్రాన్ని ప్రధానోపాధ్యాయునికి అందజేస్తున్న సభ్యులు

ఎల్లమ్మగుట్ట: సమాజ సేవా కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల కోసం విశిష్ట సేవలనందించి వాసవి క్లబ్ సమాజానికి ఆదర్శవంతంగా నిలవాలని వాసవి క్లబ్ గవర్నర్ విశ్వనాథం శ్రీనివాస్ అన్నారు. వాసవి వనిత ఇందూరు క్లబ్ సభ్యులు శుక్రవారం నగరంలోని బ్రహ్మపురిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని మౌలిక వసతులను కల్పించాలన్నారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృపాల్ సింగ్‌కు దత్తత పత్రాన్ని అందజేశారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అపర్ణ, సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు తాటి వీరేశం, వాసవి వనిత ఇందూరు క్లబ్ అధ్యక్షురాలు సద్గుణ, కార్యదర్శి సాధన, జోన్ చైర్మన్ రంగ లక్ష్మి పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్

శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

SVC మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్

SVC సంగీత - ఆర్.సి.పురం

SVC ఈశ్వర్ - అత్తాపూర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ -పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN RADHIKA రాధిక - కాప్రా
ASIAN M CUBE - అత్తాపూర్
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ -మూసాపేట్
ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
MULTIPLEX VIJAYA LAKSHMI విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
Cinetown సినీటౌన్ - మియాపూర్
TIVOLI EXTREME టివోళి - సికింద్రాబాద్

తారకరామ - కాచిగూడ
పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ - అబిడ్స్
మంజు - సికింద్రాబాద్
భ్రమరాంబ - కూకట్‌పల్లి
మల్లిఖార్జున - కూకట్‌పల్లి
శివపార్వతి - కూకట్‌పల్లి
అర్జున్ - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు 70 - మూసాపేట్
రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
శారద - కాప్రా
SVR'S శివశక్తి - కాప్రా
భుజంగ - జీడిమెట్ల
రంగ - జీడిమెట్ల

శ్రీసాయిరాజ - ముషీరాబాద్
గోకుల్ - ఎర్రగడ్డ
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
ఇంద్ర - కర్మన్‌ఘాట్
జ్యోతి - ఆర్.సి.పురం
శ్రీలత - ఆర్.సి.పురం
శ్రీదేవి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ - ఉప్పల్
శ్రీనివాస - ఉప్పల్
రాజ్యలక్ష్మి - ఉప్పల్
లక్ష్మీకళామందిర్ - అల్వాల్
నర్తకి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
శ్రీరమణ 35 - అంబర్‌పేట్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
సుష్మ - వనస్థలిపురం
సంపూర్ణ - వనస్థలిపురం
విష్ణు - వనస్థలిపురం

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వైజయంతి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అంబ - మెహదీపట్నం
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
విజేత - బోరబండ
సత్యం - అమీర్‌పేట్
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ - బాలాపూర్
ఆరాధన - తార్నాక
విమల్ - బాలానగర్
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
యాకుత్ మహల్ - యాకుత్‌పుర
విజయలక్ష్మి - మహేశ్వరం
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
రుక్మిణి - పటాన్‌చెరు
వెంకట్రామ - కాచిగూడ
శ్రీరామ - బహదూర్‌పుర

గెలాక్సీ - టోలిచౌకి
యాదగిరి - సంతోష్‌నగర్
ప్రియా - మల్లేపల్లి
శ్రీదేవి - చిలకలగూడ
శ్రీప్రేమ - తుక్కుగూడ
కృష్ణ సినిమా - నాగారం
స్వప్న 70 - కాటేదాన్
స్వప్న 35 - కాటేదాన్
సంతోష్ - ఇబ్రహీంపట్నం
జగదాంబ - ఘట్‌కేసర్
జ్యోతి - ఐడిఎ బొల్లారం
కృష్ణ సినిమా - అలియాబాద్
సెలక్ట్ - మచ్చబొల్లారం
వెంకటసాయి - కీసర
లక్ష్మి - శంషాబాద్
గణేష్ - శంషాబాద్
వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

సేవాగుణం అలవర్చుకోవాలి



విద్యార్థులతో తహసీల్దార్ ఎం.రమేశ్

ధర్పల్లి: ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవర్చుకుని తమ చుట్టు పక్కల ఉన్న నిస్సాహాయకులకు చేతనైన సహాయం అందించాలని తహసీల్దార్ ఎం.రమేశ్ సూచించారు. మండల కేంద్రానికి చెందిన సీఏ స్వరూప తన కూతురు జన్మదినాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని శుభోదయం పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పండ్లు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీసీలు, సీఏలు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

8న ఉచిత కంటి శిబిరం

ఆర్మూర్ టౌన్ : ఈ నెల 8న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పింఛనుదారుల సంఘం అధ్యక్షుడు కె.రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.జ్ఞానేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్మూర్ పట్టణం లోని తహసీల్ కార్యాలయ ఆవరణలో ఉన్న పెన్షన్‌దారుల సంఘంలో వైద్యపరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యుల కోసం శరత్ లేజర్ నేత్ర వైద్యశాల వరంగల్ వారి ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు.

డిచ్‌పల్లిలోనే నిర్మించాలి

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని డిచ్‌పల్లిలోనే నిర్మించాలని పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు వి.సాయినాథ్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రస్తుతం క్యాంపు కార్యాలయం నగరంలో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారని ఆ నిర్ణయాన్ని మార్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో వరుణ్, ప్రసాద్, కుమార్ పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: పీడీఎస్‌యూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి సాదినేని వెంకటేశ్వర్లు కోరారు. టీయూలోని ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్‌లో శుక్రవారం సమావేశం నిర్వహించి మహా సభల ఆహ్వాన సంఘాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గోవర్ధన్, కనకయ్య, శ్రీనివాస్, బి.భాస్కర్, రాము, పస్క నర్సయ్య, విజయ్‌కన్నా, పరశురాం, నాగరాజు, సిద్ధలక్ష్మి, విశ్వనాథ్, శ్రీకాంత్, శివ,సతీశ్, రవీందర్, శంకర్, స్వామి, శ్రావణ్ కుమార్, రాము, రాజు, నానా పటేకర్, అరవింద్, రాకేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు శిక్షణ తరగతులు



విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న నాగభూషణం

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు వ్యాయామ ఉపాధ్యాయుడు నాగభూషణం విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓం ప్రకాశ్, సదాశివ్, రవి, బాలగంగాధర్, సుధాకర్, గణేశ్, హజరే శ్రీనివాస్, రగోత్తంరెడ్డి, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

సిరికొండ: సిరికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాటిపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురిని శుక్రవారం పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్సై బషీర్‌అహ్మద్ తెలిపారు. వారి వద్ద ఉన్న రూ. 3500 నగదు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. వీరిని ఆర్మూర్ జడ్జి ముందు హాజరుపర్చగా పదిరోజుల జైలు శిక్ష విధించారనిన్నారు. పేకాట రాయుళ్లను జిల్లా జైలుకు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఇందల్వాయి: తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయుల సంఘం నూతన క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షుడు ఇప్పకాయల సుదర్శన్ గన్నారం ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్, ఉపాధ్యాయులు శ్యాం సుందర్, గంగాప్రసాద్, కల్యాణి, అరుగుల సత్యం, శ్రీనివాస్, సురేశ్, విజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

భయం వీడితేనే విజయం సొంతం

నిజామాబాద్ అర్బన్/ నమస్తే తెలంగాణ: ప్రతి విద్యార్థి భయం వీడితేనే విజయం సొంతమవుతుందని రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు బుస్స ఆంజనేయులు అన్నారు. నగరంలోని హరిచరణ్ మర్వాడీ కళాశాలలో టీజీవీపీ ఆధ్వర్యంలో 'యువత మీ భవిత' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు తమ లక్ష్యాల కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు సజ్జనం భానుచందర్, నాయకులు శ్రీకాంత్, నగర అధ్యక్షుడు ఎర్రప్రసాద్, అనిరుథ్, శైలేశ్, గోపి పాల్గొన్నారు.

సత్యనారాయణకు సన్మానం

ఖలీల్‌వాడీ: ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ బాధ్యుడు, సివిల్ సర్జన్ డాక్టర్ సత్యనారాయణ కామారెడ్డికి బదిలీ కావడంతో సూపరింటెండెంట్ డాక్టర్ రాములు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిర నేతృత్వంలోని వైద్య బృందం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. గత ఏడు సంవత్సరాలుగా జిల్లా జనరల్ దవాఖానలో సత్యనారాయణ వివిధ హోదాల్లో ప్రజలకు వైద్యసేవలను అందించారన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి జిల్లా ప్రభుత్వ దవాఖాన బ్లడ్‌బ్యాంక్ బాధ్యుడిగా ఆయన విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సంవత్సరం తెలంగాణలో మన జిల్లా దవాఖానలో ఎక్కువ బ్లడ్ యూనిట్లను సేకరించి ఉత్తమ బ్లడ్ బ్యాంక్ అవార్డును అందుకున్నారన్నారు. దీంతో మన జనరల్ దవాఖాన పేరు రాష్ట్ర స్థాయిలో నిలిపారన్నారు. అనంతరం ఆయనను మిగగా విభాగాల హెచ్‌వోడీలు, అసిస్టెంట్, అసోసియేటెడ్ ప్రొఫెసర్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్, ప్రభుత్వ వైద్యులు బన్సీలాల్, విశాల్, లక్పతి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు

రుద్రూర్ : మండల కేంద్రంలోని శ్మశాన వాటికకు సర్వేచేసి శుక్రవారం హద్దులను ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి సహకారంతో రూ.18 లక్షల ఖర్చుతో కేటాయించిన శ్మశాన వాటిక కబ్జాదారుల కోరల్లో చిక్కుకోక ముందే కాపాడుకోవాలనే ఉద్దేశంతో సర్వేచేయించారు. డివిజన్ సర్వేయర్ శ్రీనివాస్‌ను పిలిపించి సరిహద్దులను చూపించారు. కార్యక్రమంలో ఉపసర్పంచి నర్సయ్య, డివిజన్ సర్వేయర్ శ్రీనివాస్, మండల సర్వేయర్ ధర్మయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్, వీఆర్వో మహిబూబ్, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి



మోపాల్‌లో తహసీల్దార్ సుదర్శన్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

వినాయక్‌నగర్: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కారేగావ్ గ్రామంలోని వీఆర్ఏ సాయిలు విధులు నిర్వహిస్తుండగా దుండగులు ట్రాక్టర్‌తో గుద్ది చంపిచారని తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం డివిజన్ అధ్యక్షుడు చెలిమెల రాములు అన్నారు. నగరంలోని కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించి, కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీఆర్ఏ కుటుంబానికి రూ. 25లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో గున్నం సంతోష్, గైని దయసాగర్, వేముల సాయన్న, శంకర్, గందారి సాయిలు, సాయినాథ్ పాల్గొన్నారు.

వీఆర్ఏలకు రక్షణ కల్పించాలి

జక్రాన్‌పల్లి: వీఆర్ఏలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని తహసీల్దార్ సతీశ్‌రెడ్డికి మండల వీఆర్ఏల సంఘం సభ్యులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిట్లం మండలంలోని కారేగాం గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను అడ్డుకున్న వీఆర్ఏ సాయిలును దుండగులు చంపడం అన్యాయమని అన్నారు. వెంటనే నిందితులను శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బండి గంగాధర్, కార్యదర్శులు తిరుపతి, మహిపాల్, ఉపాధ్యక్షుడు చిన్న పోశన్న, వీఆర్ఏలు సుదర్శన్, నజీర్, కిషన్, మధుసూదన్, కరీం పాల్గొన్నారు.

డిచ్‌పల్లిలో..

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: పిట్లం మండలం కారేగాం గ్రామంలో విధులు నిర్వహిస్తున్న వీఆర్ం సాయిలును ఇసుక మాఫియా హత్య చేయడం అమానుష చర్య అని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకుడు బి.మురళీ అన్నారు. డిచ్‌పల్లిలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. నిందితులను శిక్షించాలని కోరారు.

మోపాల్‌లో..

మోపాల్: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కంబాపూర్ గ్రామ వీఆర్ఏ బోయిని సాయిలు హత్యను నిరసిస్తూ శుక్రవారం మోపాల్ మండల రెవెన్యూ సహాయకులు తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. నిందితులను శిక్షించాలని తహసీల్దార్ సుదర్శన్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బియ్యం సాయినాథ్, బద్దె భూమయ్య, సుంకరి లక్ష్మణ్, గంగారాం పాల్గొన్నారు.

డీపీవో కార్యాలయం ఎదుట ధర్నా

నిజామాబాద్ రూరల్: కోటగిరి మండలంలోని పోతంగల్ గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్‌పై అకారణంగా దాడి చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం జిల్లా నలుమూలల నుంచి పంచాయతీ కార్యదర్శులు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి తరలివచ్చారు. ముందుగా నిజామాబాద్ మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో కార్యదర్శులందరూ చేరుకుని సమావేశం నిర్వహించారు. అక్కడి నుంచి వారు ర్యాలీగా బయలుదేరి డీపీవో కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ధర్నా నిర్వహించి, డిమాండ్ల పరిష్కరించాలని కోసం కార్యదర్శులు నినాదాలు చేశారు. కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, మారుతి, సుధాకర్‌రెడ్డి, నాగభూషణ్, బాల్‌రెడ్డి, ఇక్బాల్, రాంరెడ్డి, సిరాజుద్దీన్, నాగరాజు, సంధ్య, కవిత, ఉమ పాల్గొన్నారు.

గ్రామసభల బహిష్కరణ

మోపాల్: పోతంగల్ గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ అఖిల్‌హైమద్ పై జరిగిన దాడికి నిరసనగా గ్రామ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది శుక్రవారం నిర్వహించాల్సిన గ్రామ సభలను బహిష్కరించారు. మండల పంచాయతీ సిబ్బంది అధికారులకు వినతిపత్రం అందజేశామని బోర్గాం గ్రామ కార్యదర్శి ఎక్బాల్ హైమద్, రవీందర్ తెలిపారు.

మూడు రోజుల పాటు విద్యుత్తు అంతరాయం

కోటగిరి : మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ పరిధిలోని కోటగిరి, ఎత్తొండ గ్రామాలకు నేటి నుంచి మూడు రోజుల పాటు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయన్నట్లు కోటగిరి ట్రాన్స్‌కో ఏఈ జాకీర్‌అలీ, లైన్‌మెన్ శివరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోటగిరి సబ్‌స్టేషన్‌లో కొత్తగా ఏబీ స్వీచ్‌లు వచ్చాయని వాటిని బిగిస్తామని తెలిపారు. సబ్ స్టేషన్‌లోని 33 కేవీ, 11 కేవీలకు మూడు రోజుల పాటు ఏబీ స్వీచ్‌లు అమరుస్తామని తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

రోడ్డు భద్రత బిల్లుతో ఆర్టీసీకి గండి

ఎల్లమ్మగుట్ట: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న రోడ్డు భద్రత బిల్లుతో ఆర్టీసీ ఆదాయానికి గండిపడుతుందని టీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘం టీఎంయూ రాష్ట్ర కల్చరల్ సెక్రెటరీ వందేమాతరం శ్రీనివాస్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన రోడ్డు భద్రత బిల్లును రద్దు చేయాలని శుక్రవారం 1వ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం చిన్న తరహా వాహనాలకు రూట్ పర్మిట్లు లేవని, రోడ్డు భద్రత బిల్లు ప్రవేశ పెడితే ప్రైవేటు వాహనాలన్నింటికీ అనుమతులు ఇవ్వాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. దీంతో ఆర్టీసీ ఆదాయనికి తీవ్రంగా దెబ్బ పడే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ బిల్లును రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, మురళి, జిల్లా కార్యదర్శి మాక్లూర్ శేఖర్, డివిజనల్ అధ్యక్షుడు దేవరావు, సీహెచ్ నర్సయ్య, జి. నర్సయ్య, సంజీవ్, కార్మికులు పాల్గొన్నారు.

'మిషన్ స్పీడ్'

నిజామాబాద్,నమస్తే తెలంగాణ ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ నల్లాను అందించే 'మిషన్ భగీరథ పనుల' వేగాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గడువులోగా నీరు అందించకపోతే ఎన్నికల్లో ఓట్లు అడగనని స్వయంగా సీఎం కేసీఆర్ పలు వేదికల ద్వారా ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ పనులు వేగం పెరుగగా, మరింత తొందరగా పనులు చేపట్టాలని ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. ఈ మేరకు మిషన్ భగీరథ వైస్ చైర్మన్, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డిని సుడిగాలి పర్యటను చేయాల్సిందిగా సీఎం కేసీఆర్ ఆదేశించారు. శనివారం ఒకే రోజు ఖమ్మం, వరంగల్, కరీంనగర్ పాత జిల్లాల్లో పనులను ఆయన పరిశీలించి జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహించాలని కేసీఆర్ ఆదేశించారు. హెలికాప్టర్ ద్వారా వేముల ప్రశాంత్‌రెడ్డి శనివారం సుడిగాలి పర్యటన చేయనున్నారు. ఉదయం 7గంటలకు బేగంపేట్ నుంచి సీఎంవో(మిషన్ భగీరథ ఇన్‌చార్జి) స్మితా సబర్వాల్, ఈఎన్సీ సురేందర్‌రెడ్డితో కలిసి ఆయన హెలికాప్టర్‌లో బయలుదేరి ఖమ్మం చేరుకుంటారు. అక్కడ దుమ్ముగూడెం ఇంటెక్‌వెల్, రథం గుట్ట హెడ్ వర్క్స్ పనులను పరిశీలించిన అనంతరం, అక్కడ అధికారులతో రివ్యూ నిర్వహిస్తారు. అక్కడి నుంచి వరంగల్ జిల్లాకు బయలుదేరి మాదిరిపురం పనులను పరిశీలించి సమీక్షలో పాల్గొంటారు. అనంతరం కరీంనగర్ జిల్లాలో ఎల్ఎండీ పనులను పరిశీలించి అక్కడ సమీక్ష నిర్వహిస్తారు. సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు. త్వరలోనే ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాలో సైతం పర్యటించి పనుల్లో వేగం పెరిగేలా సమీక్షలు నిర్వహిస్తామని వేముల ప్రశాంత్‌రెడ్డి 'నమస్తే తెలంగాణ ప్రతినిధి'కి తెలిపారు. ఇదివరలో ఇదే మాదిరిగా ఖమ్మం, వరంగల్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో రెండు పర్యాయాలు ఆయన పర్యటించారు.

బ్యాంకు లింకేజీలో లక్ష్యం సాధించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీవో వెంకటేశ్వర్లు

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: బ్యాంకు లింకేజీలో వంద శాతం లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని డీఆర్డీవో వెంకటేశ్వర్లు సూచించారు. జిల్లా సమాఖ్య సమావేశాన్ని డిచ్‌పల్లిలోని సాంకేతిక శిక్షణ అభివృద్ధి కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. జిల్లాను అన్ని అంశాల్లో ముందుంచాలని సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయిన దృష్ట్యా వాటిని వాడుకలోకి తీసుకురావాల్సిన బాధ్యత మహిళా సంఘాలపై ఉందన్నారు. సీ, బీ గ్రేడ్‌లో ఉన్న సంఘాలను ఏ గ్రేడ్‌లోకి తెచ్చేందుకు మండల సంఘాలు కృషి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు జ్యోత్స్న, కార్యదర్శి తులసీ, డీపీఎం సంధ్యారాణి, స్త్రీనిధి మేనేజర్, 23 మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

బుల్లెట్లు దించిన ఘనత కాంగ్రెస్‌దే..



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఆర్మూర్, నమస్తే తెలంగాణ: ఎర్రజొన్న బకాయిలు అడిగిన రైతుల గుండెల్లో బుల్లెట్లు దించిన ఘనత గత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేగాం ఇట్టెడి లింగారెడ్డి, టీఆర్ఎస్ ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు కలిగోట గంగాధర్, టీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి అర్గుల్ సురేశ్ అన్నారు. ఆర్మూర్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో శుక్రవారం టీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇట్టెడి లింగారెడ్డి, కలిగోట గంగాధర్, అర్గుల్ సురేశ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆర్మూర్ ప్రాంతంలో రైతు సదస్సు నిర్వహించతలపెట్టిన సురేశ్‌రెడ్డి మొదట రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బంగారు తెలంగాణ దిశగా పనిచేస్తూ టీఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటోందన్నారు. రైతులకు నిరంతరంగా 24 గంటల పాటు కరెంటు ఇవ్వడంతో పాటు, పెట్టుబడి పథకం కింద పంటకు రూ. 4 వేల చొప్పున ఎకరానికి రెండుపంటలకు గాను రూ. 8వేలను అందిస్తూ ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకుంటుంటే ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు రైతు సదస్సుల పేరిట పబ్బం గుడుపుకోవడం సిగ్గుచేటన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ప్రజాసంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేస్తున్నారని అన్నారు. సమావేశంలో ఆర్మూర్ నియోజకవర్గ ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆలూర్ శ్రీనివాస్‌రెడ్డి, ఇస్సాపల్లి మాజీ సర్పంచి తంబూరి శ్రీనివాస్, మిర్ధాపల్లి ఎంపీటీసీ ఏనుగు సాయిరెడ్డి, మంథని ఉపసర్పంచి మెట్టు సంతోష్, టీఆర్ఎస్ నాయకులు దేగాం శ్రీనివాస్‌గౌడ్, దార్ల ముత్యం పాల్గొన్నారు.

గోదావరి నదిలో పుణ్య స్నానాలు

రెంజల్: మండలంలోని కందకుర్తి గోదావరి నదిలో శుక్రవారం భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం పురాతన శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐదు రకాల పిండి వంటకాలతో తయారు చేసిన నైవేద్యం తెప్పలో సమర్పించారు.



గోదావరినదిలో తెప్పలు వదిలి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

సీఎం, ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం





వేల్పూర్‌లో సీఎం, ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న రైతులు, నాయకులు, మెండోరాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

వేల్పూర్: మండల కేంద్రంలో సీఎం కేసీఆర్, ఎంపీ కల్వకుంట్ల కవిత, మిషన్ భగీరథ వైస్ చైర్మన్, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి చిత్రపటాలకు రైతులు, నాయకులు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ రేగుల్ల రాములు మాట్లాడుతూ... వేల్పూర్ ఎక్స్ రోడ్డులో పసుపు పార్క్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పార్క్ ఏర్పాటుకు ఎంపీ కవిత, ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల కన్వీనర్ మిట్టాపల్లి మహిపాల్, ఎంపీటీసీ రవి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నల్ల రమేశ్, ఆత్మ కమిటీ చైర్మన్ నోముల రవీందర్, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దయాకర్, టీఆర్ఎస్ నాయకులు లక్కోర శ్రీనివాస్, రామన్నపేట్ గంగాధర్, ఏలేటి మోహన్, సామ మహిపాల్, బాలకిషన్, సామ మహేందర్, పెంటర్ సత్యం, మొండి మహేశ్, బబ్బురు ప్రతాప్, అరవింద్, దత్తు, మల్లేశ్ గౌడ్, భార్గవ్ పాల్గొన్నారు.

మెండోరాలో..

మెండోరా(ముప్కాల్): సీఎం కేసీఆర్ రైతు బాంధవుడని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగంపేట్ శేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని టీఆర్ఎస్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొనకంటి చిన్న గంగయ్య, సర్పంచులు విజయ, నర్సయ్య, హేమలత, దేవేందర్, నవీన్ గౌడ్, మిట్టాపల్లి రాజేశ్వర్, బాబా, తెరాస నాయకులు పల్లె రాములు, మచ్చర్ల రాజారెడ్డి, బద్దం భూమన్న పాల్గొన్నారు.

'త్రీ ఆర్స్' పై పాఠశాలల్లో ప్రత్యేక బృందాల తనిఖీలు





చౌట్‌పల్లిలో విద్యార్థులతో మాట్లాడుతున్న అశోక్ రెడ్డి, ఫత్తేపూర్‌లో మాట్లాడుతున్న వెంకట రమణా రెడ్డి

కమ్మర్‌పల్లి, నమస్తేతెలంగాణ: మండలంలోని చౌట్‌పల్లి జడ్పీ హైస్కూల్‌ను రాష్ట్ర పరిశీలకుడు అశోక్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రశ్నలు వేసి వారిలో కనీస భాషా, గణిత నైపుణ్యాలను పరిశీలించారు. వారి సమాధానాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. త్రీఆర్స్ రికార్డులను, విద్యార్థుల స్కూల్ బ్యాగుల బరువును పరిశీలించారు. పాఠశాల పరిసరాలను, విద్యార్థుల శిక్షణను పరిశీలించి బాగున్నాయని అభినందించారు. సీసీఈ, ఎల్‌ఈపీ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలకు సామాజికంగా, గ్రామస్తుల సహకారం బాగుందని హర్షం వ్యక్తం చేశారు. ఎంఈవో ఆంధ్రయ్య, ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ ఉన్నారు.

ఫత్తేపూర్‌లో..

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర పరిశీలకుడు వెంకట రమణా రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని ఫత్తేపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల బోధనను, కోమన్‌పల్లిలో సీ గ్రేడ్ విద్యార్థులకు నిర్వహించిన ప్రారంభ పరీక్షలను పరిశీలించారు. అంత్య పరీక్షలో ఎంత మంది సీ గ్రేడ్ నుంచి ఏ గ్రేడ్‌కు వచ్చారనే వివరాలను ఎంఈవో రాజగంగారాంను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్‌కు సూచించారు.

తడపాకల్‌లో..

ఏర్గట్ల: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలతో పాటు తాళ్లరాంపూర్, తడపాకల్ జడ్పీ ఉన్నత పాఠశాలలను రాష్ట్ర పాఠశాల పరిశీలక బృందం సభ్యుడు ఎ. దామోదార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కేజీబీవీ పాఠశాలలోని వసతులను, భోజనం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలల్లోని పలు రికార్డులను పరిశీలించారు. మండల విద్యాధికారి రాజేశ్వర్, ప్రధానోపాధ్యాయులు జీకే రామేశ్వర్, శ్రీనివాస్, ఎస్‌వో సంధ్య, ఉపాధ్యాయులు ప్రవీణ్ శర్మ, కిషన్, బాల స్వామి, ఆనంద్, సునీత, స్వర్ణ, సుజాత, హారతి, ఆమల, వీణ, సీఆర్పీలు మహేందర్, సమత ఉన్నారు.

రెంజల్‌లో..

రెంజల్: మండలంలోని ఆదర్శ పాఠశాల, రెంజల్, అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర మానిటరింగ్ బృందం సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల నుంచి పలు వివరాలను సేకరించారు. ఎంఈవో గణేశ్‌రావు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బలరాం, ఉపాధ్యాయులు ఉన్నారు.

డొంకేశ్వర్ అంతా టీఆర్ఎస్ వైపే

నందిపేట్ రూరల్: గ్రామాభివృద్ధికి కృషిచేస్తున్న ఎంపీ కల్వకుంట్ల కవిత, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డికి డొంకేశ్వర్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. నందిపేట్ మండలం డొంకేశ్వర్ గ్రామంలో ఇటీవల 'మన ఊరు–మన ఎంపీ కార్యక్రమం'లో గ్రామంపై వరాల జల్లు కురిపించారు. ఈ మేరకు డొంకేశ్వర్ గ్రామస్తులు శుక్రవారం హైదరాబాద్‌లో ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి గ్రామంలోని సెంట్రల్ డివైడర్‌తో డబుల్ రోడ్డు, ముదిరాజ్, పద్మశాలీ, గురడి మహిళా భవన్, మున్నూరు కాపు, మాల సంఘం, శ్రీకృష్ణ యాదవ, పెద్ద గోల్ల సంఘం, జై కిషాన్ యువజన సంఘాల భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్త చేశారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. డొంకేశ్వర్ గ్రామస్తులందరం టీఆర్ఎస్ పార్టీ వెంటే ఉంటూ బంగారు తెలంగాణలో భాగస్వాములు అవుతామని డొంకేశ్వర్ గ్రామస్తులు ప్రకటించారు. గ్రామ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించినందుకు టీఆర్ఎస్ వెంట ఉంటామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ మేరకు తీర్మానం కాపీని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు 8 కుల సంఘాల నాయకులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యేను కలిసి అందజేశారు. మూకుమ్మడిగా టీఆర్ఎస్ వెంట నడుస్తామని డొంకేశ్వర్ గ్రామస్తులు ప్రకటించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. హైదరాబాద్ వెళ్లిన వారిలో సర్పంచి గుద్దేటి హరిదాస్, ఆర్మూర్ నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షుడు బాబురావు, భరత్ రెడ్డి, కుంట రాములు, సుంకరి నాగరాజ్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయం పరిశీలన



శనగ పంటను పరిశీలిస్తున్న పైడిమాల్ గ్రామ రైతులు

బోధన్ రూరల్ : బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామానికి చెందిన బసంత్ శంకర్ అనే రైతు పరంపగత్ కృషి వికాస్ యోజన పథకం కింద సేంద్రియ ఎరువుల ద్వారా పంటలను సాగు చేస్తున్నారు. వర్ని మండలంలోని పైడిమాల్ గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం తరలివచ్చి సేంద్రియ ఎరువు ల ద్వారా సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. సేంద్రియ ఎరువుల ద్వారా ఏవిధంగా పంటలు సాగు చేస్తున్నారని వివరాలను రైతులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త రా జ్‌కుమార్, వర్ని ఏవో నగేశ్‌రెడ్డి, ఏఈవోలు సాయిలు, ముజమిల్, ప్రవల్లిక, రైతు కో ఆర్డినేటర్ నరేశ్ పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌కు వినతి



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మైనార్టీ నాయకులు

శక్కర్‌నగర్ : బోధన్ పట్టణంలో వివాదాస్పదంగా మారిన నాదెల్లి మజీద్‌కు చెందిన భూముల విషయంలో శుక్రవారం పలువురు మైనార్టీ నాయకులు సబ్ కలెక్టర్ అనురాగ్ జయంతికి విన్నవించారు. సుమారు నాలుగెకరాల ఈనాం భూములను ఇతరుల పేర రిజిస్ట్రేషన్ చేయించేందుకు చర్యలు చేపట్టారని అన్నారు. ఈ విషయంలో తాము పలువురిపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. తమకు న్యాయం చేయాలంటూ కోరుతూ పలువురు సబ్ కలెక్టర్‌కు విన్నవించారు. ముందుగా వారు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో విషయాన్ని వివరించారు. అనంతరం ఈనాం భూములకు రక్షణ కల్పించాలని కోరడంతో పాటు, సదరు వ్యక్తులపై చర్యలు చేపట్టాలంటూ సబ్ కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో జహీరుద్దీన్ బాబర్, మున్సిపల్ వైస్ చైర్మన్ హబీబ్ ఖాన్, లాయఖ్ అలీ, అబ్దుల్ సమీ, షేక్ అత్తావుల్లాతో పాటు పలువురు మైనార్టీ నాయకులు ఉన్నారు.

కస్తూర్బా గాంధీ ఎస్‌వోపై చర్య తీసుకోవాలని వినతి



రెంజల్ తహసీల్దార్‌కు వినతి అందజేస్తున్న నాయకులు

రెంజల్ : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రత్యేక అధికారిణి మమతపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కో రుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ రేణుకా చౌహాన్‌కు వినతిపత్రం అందించారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థిని స్వేత ఎస్‌వో నిర్లక్ష్యం కారణంగానే భవనంపై నుంచి దూకి ఆత్మహ త్యాయత్నానికి పాల్పడిందని అన్నారు. 2013 సంవత్సరం అదే పాఠశాలలో పేపర్‌మిల్ గ్రామానికి చెందిన సావిత్రి అనే విద్యార్థిని ఆత్మహత్యకు యత్నించిన ఘటన మరువక ముందే తిరిగి చోటు చేసుకోవడంపై సమగ్రమైన విచారణ జరిపాలని వారు కోరారు. కా ర్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా సంయుక్త కార్యదర్శి ఆకాశ్, ఉదయ్‌కుమార్, శ్రీనివాస్, మున్వర్, స్వామి, శేఖర్, రైతు కూలీ సం ఘం మండల నాయకులు ఒడ్డెన్న, నసిర్ ఉన్నారు.

త్రీఆర్స్ అమలుపై మానిటరింగ్ బృందాల పరిశీలన



రెంజల్ ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన మానిటరింగ్ టీం సభ్యులు



తాడపాకల్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న సభ్యులు

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ: తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సంచాలకుడి ఆదేశాల మేరకు జిల్లాలో సెంట్రల్ మానిటరింగ్ బృందాలు పరిశీలన కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న రీడింగ్, రైటింగ్, రీజనింగ్ అంశాలను పరిశీలించడానికి జిల్లాలో ఏడు బృందాలు పర్యటిస్తున్నాయి. విద్యాశాఖ సంచాలకుడి ఆదేశాల మేరకు జిల్లాలో ఏడు బృందాలు ఒక్కో మండలంలో పరిశీలన ప్రారంభించాయి. ఒక ప్రాథమిక పాఠశాల, ఒక ఉన్నత పాఠశాల, కేజీబీవీ లేదా మాడల్ స్కూల్‌లలో అమలవుతున్న త్రీఆర్స్ విధానాన్ని పరిశీలించాయి. విద్యార్థుల్లో ఉన్న పరిజ్ఞానాన్ని సంబంధింత బృంద సభ్యులు పరిశీలించి నమోదు చేశారు. సెంట్రల్ మానిటరింగ్ బృందాల పరిశీలన నేపథ్యంలో జిల్లాలో అన్ని పాఠశాలను విద్యాశాఖ సంసిద్ధం చేసింది. ఏ ఏ పాఠశాలల్లో తనిఖీ చేస్తారో తెలియక త్రీఆర్సను వచ్చే గ్రేడింగ్ విద్య ప్రమాణాల పై ఆధారపడి ఉండడంతో ఉపాధ్యాయుల్లో ఉత్కంఠత నెలకొంది. గ్రేడింగ్, ర్యాంకులకు ఉపాధ్యాయులు ఇప్పటికే త్రీఆర్స్‌పై విద్యార్థులను సిద్ధం చేశారు. అయినప్పటికీ మానిటరింగ్ బృందాలు ఇచ్చే గ్రేడ్ ఆధారంగా పరిశీలన ఉండడంతో తమ పనితీరు పాఠశాల నిర్వహణపై ప్రభావం ఉంటుందని ఉపాధ్యాయులు త్రీఆర్స్ అంటేనే భయపడిపోతున్నారు. తొలి రోజు శుక్రవారం ఏడు మండలాల్లో ఈ పర్యటన పూర్తయినట్లు జిల్లా విద్యాశాఖాధికారికి నివేదిక సమర్పించారు. శనివారం ఉదయం ఎంపిక చేసిన పాఠశాలల్లో ఈ పర్యటన కొనసాగనుంది. పరిశీలన తర్వాత దానిపై సమీక్ష నిర్వహించే అవకాశం ఉంది. మానిటరింగ్ టీమ్‌లలో జిల్లా ఉపాధ్యాయులతో పాటు ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు ఉండడం పాఠశాల ల ఎంపిక నిర్వహణ గుట్టుగా జరుగడంతో త్రీఆర్స్ నివేదిక ఏవిధంగా వస్తుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా అథ్లెట్ల జాబితా ఖరారు



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

నిజామాబాద్ స్పోర్ట్స్: రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా నుంచి ఎంపికైన వారి జాబితాను జిల్లా సంఘం కార్యదర్శి డి.సాయిలు ఖరారు చేశారు. ఇటీవల నాగారంలోని రాజారాం స్టేడియంలో నిర్వహించిన ఎంపికల్లో ఉత్తమ ప్రతిభతో పాటు అన్ని అర్హతలను పరిశీలించి అర్హులైన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపేందుకు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా ఎస్.రాజశ్రీ, ఎం.విశాలిని, వై.సవిత, ఎస్.లావణ్య, జి.రోజ, కె.వినీల, ఆర్.పూజిత, ఎం.భక్తి, కె.దివ్య, డి.శిరీష, ఎన్.మౌనిక, సనా సుల్తానా, టి.సిద్ధార్థ, టి.సూరజ్, జి.మణికంఠ, అహ్మద్‌ఖాన్, బి.ఉదయ్, శ్రీశరణ్, శేఖ్ అబ్బాస్, మహ్మద్ ఆరీఫ్, వి.నవీన్, ఫైసల్ ఖాన్, బి.సాయితేజ, సుబేర్, ఖాన్,యువ ఎంపికయ్యారు. జిల్లా బృందానికి మేనేజర్‌గా నూర్జహాన్, కోచ్‌గా రాజు వ్యవహరించనున్నారన్నారు. పైన తెలిపిన జాబితాలో ఎంపికైన క్రీడాకారులు 7వ తేదీన ఉదయం 9 గంటలకు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ మైదానంలో రిపోర్ట్ చేయాలన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

బోధన్ రూరల్ : బోధన్ మండలంలోని సాలూర గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి వేయిట్ లిఫ్టింగ్, అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గోపిరెడ్డి తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన వేయిట్ లిఫ్టింగ్, పోటీల్లో బాలుర విభాగంలో పాఠశాలకు చెందిన హన్మంత్‌రావు, 56 కేజీల విభాగంలో మొదటి స్థానం, వినోద్ ద్వితీయ స్థానం సాధించాడు. సోహైల్ 50 కేజీల విభాగంలో మొదటి స్థానం సాధించారు. 58 కేజీల బాలికల విభాగంలో మమత మొదటి స్థానం సాధించగా, 44 కేజీల విభాగంలో మేఘన ప్రథమ స్థానం, జ్యోతి ద్వితీయ స్థానం సాధించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రసాయి వెయింట్ లిఫ్టింగ్‌కు విద్యార్థులు ఎంపిక కావడంతో టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ బుద్దెరాజేశ్వర్ అభినందించారు. రాష్ట్ర సాయిలో పోటీల్లో కూడా ప్రతిభ కనబర్చాలన్నారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖనిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు అల్లే జనార్దన్, గంగారాం, పాండు, బిల్లా హన్మాండ్లు, సంజీవ్‌కుమార్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

11, 12న ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీ

సిరికొండ : మండలంలోని పాకాల గ్రామంలో యువజన సంఘం ఆధ్వర్యంలో స్మారక ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీ నిర్వహిస్తున్నామని యువజన సంఘం సభ్యులు తెలిపారు. టోర్నీలో గెలుపొందిన జట్టుకు ప్రథమ బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి రూ.5 వేల నగదుతో పాటు ప్రత్యేక షీల్డ్ బహుమతిని అందజేస్తామన్నారు. టోర్నీలో భోజన వసతి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ జట్లపేర్లను 9398456984, 9398278346, 9493451491, 9398673998 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

'దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నవీపేట : కోటగిరి మండలం పోతంగల్ గ్రామ సచివాలయ బిల్ కలెక్టర్ అఖిల్‌పై అకారణంగా కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం నవీపేట మండల కార్యదర్శిలు, కారోబార్ల సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో సయ్యద్ సాజిద్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శుల సంఘం నాయకుడు సందీప్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఉన్న బిల్ కలెక్టర్ అఖిల్‌పై పింఛన్ల పంపిణీ విషయంలో అదే గ్రామానికి చెందిన నయీం కత్తితో దాడి చేసి గాయపర్చడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇలాంటి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కోరారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ హరిసింగ్, నవీపేట గ్రామ కార్యదర్శి విజయ్‌కుమార్, కారోబార్లు చింతల రమేశ్, గంగారాం, రవి, నరేశ్, ఆయా గ్రామాల కార్యదర్శులు, కారోబార్లు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

సిరికొండ : మండలంలోని హూస్సేన్‌నగర్ గ్రామ పరిధిలోని లొంక తండాకు చెందిన బానవత్ వినోద్ నాయక్ అనే యువకుడు జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత నెల నవంబర్ నెలలో నిర్వహించి రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు కలకత్తాలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటాడన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవడంతో తండా వాసులు యువకుడిని అభినందించారు.

జాతీయ స్థాయి నెట్‌బాల్ టోర్నీకి..

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ : ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి అండర్-14 నెట్‌బాల్ టోర్నీకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుద్దులం విద్యార్థిని కోటగిరి భవాని 9వ తరగతి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.శంకర్ తెలిపారు. ఇటీవలే హైదరాబాద్ వీపీజీలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో నిజామాబాద్ జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించడంలో కీలకపాత్ర పోషించి తెలంగాణ జట్టుకు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది.

పోటీలు ఈనెల 13 నుంచి 16 వరకు సికింద్రాబాద్‌లోని జింకాన గ్రౌండ్‌లో జరగనున్నాయి. జాతీయ స్థాయి పోటీకి ఎంపికైన భవానిని సర్పంచి సుంకం మోహన్ ఎంపీటీసీ ప్రవీణ్ గౌడ్ ఉపసర్పంచి శ్రావణ్‌రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ కె.దాస్, వీడీసీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, సంజీవరెడ్డి, వాసంతి, దేవన్న, భారతి, సుజాత, శ్రీదేవి, సుమలత, పీఈటీ రమేశ్ అభినందించారు.

కరాటేతో ఆత్మరక్షణ

- నిత్య జీవితంలో భాగం చేసుకోవాలి
- శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి
- తోటి విద్యార్థినులకు తర్ఫీదునివ్వాలి
- ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి



కరాటే ప్రదర్శిస్తున్న కేజీబీవీ విద్యార్థినులు



మెమోంటోలు అందజేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్

ఆర్మూర్, నమస్తే తెలంగాణ: బాలికల ఆత్మరక్షణకు కరాటే ఎంతగానో తోడ్పడుతుందని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం పెర్కిట్‌లోని కస్తూర్బా విద్యాలయం(కేజీబీవీ)లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న మార్షల్ ఆర్ట్స్, సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ శుక్రవారం ముగిసింది. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాలోని 25 కేజీబీవీలకు చెందిన వంద మంది విద్యార్థినులకు కరాటేలో హైదరాబాద్‌కు చెందిన ప్రత్యేక శిక్షకులు రవి, లక్ష్మి శిక్షణ నిచ్చారు. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట కస్తూర్బా పాఠశాల ప్రాంగణంలో మూడు రోజులగా కరాటేలో శిక్షణ పొందిన విద్యార్థుల కరాటే ప్రదర్శనను ఇన్‌చార్జి కలెక్టర్‌తో పాటు అతిథులు తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ... బాలికల ఆత్మరక్షణ, ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. మూడు రోజుల శిక్షణలో విద్యార్థులు ఉత్సాహంతో కరాటేను నేర్చుకున్నారని మెచ్చుకున్నారు. కరాటేలో శిక్షణ పొందిన విద్యార్థినులు తమని తాము రక్షించుకుంటూ ఆపదలో ఉన్న వారిని రక్షించాలన్నారు. తోటి విద్యార్థులకు తర్ఫీదు నివ్వాలన్నారు. నిత్యం కరాటే సాధనతో మానసికంగా, శారీరకంగా ధృడం కావడంతో పాటు ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. క్రీడల్లో రాణించే విద్యార్థినులు మానసికంగా, శారీరకంగా ధృడంగా తయారవుతారన్నారు. జిల్లాలోని 25 కేజీబీవీల్లో, 167 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో కరాటే శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తున్నదని, బాలికల ఆరోగ్యానికి ఎన్నో కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక వసతులను, మంచి ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. నేటి పిల్లలే రేపటి పౌరులని, పిల్లల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. డీఈవో నాంపల్లి రాజేశ్ మాట్లాడుతూ... విద్యార్థినులు కరాటే సాధనను ఇక్కడికే పరిమితం చేయకుండా జీవితాంతం కొనసాగించాలన్నారు. కరాటేలో శిక్షణ పొందిన విద్యార్థినులు.. పొందిన స్ఫూర్తితో మీమీ పాఠశాలల్లోని మిగతా విద్యార్థినులకు శిక్షణ నివ్వాలని సూచించారు. అనంతరం ఉత్తమ విద్యార్థినులు మెండోరా కేజీబీవీకి చెందిన రుచిత, సిరికొండ కేజీబీకి చెందిన బి. జ్యోతి, ఎడపల్లి కేజీబీవీకి చెందిన హర్షియా కౌసర్‌కు మెమోంటోలను ఇన్‌చార్జి కలెక్టర్, ముఖ్య అతిథులు అందజేశారు. శిక్షకులు వి.రవి, ఎన్.లక్ష్మిని ఇన్‌చార్జి కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ కశ్యప్ స్వాతిసింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మోత్కూరి లింగాగౌడ్, తహసీల్దార్ రాజేందర్, ఎంపీడీవో లింగయ్య, జీసీడీవో స్వర్ణలత, పెర్కిట్ కస్తూర్బా విద్యాలయం ప్రత్యేకాధికారిణి గంగామణి, పీఈటీలు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

నిజామాబాద్ అర్బన్/ నమస్తే తెలంగాణ : రానున్న పదో తరగతి పరీక్షల్లో వసతిగృహాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి అన్నారు. నగరంలోని న్యాల్‌కల్ రోడ్డులో ఉన్న షెడ్యూల్ కులాల వసతి సముదాయంలో పదో తరగతి పరీక్షల శిక్షణ తరగతులను శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి ఉన్నత చదువులకు తొలిమెట్టు లాంటిదన్నారు. లక్ష్యాన్ని చేరుకోవాలంటే కష్టపడి చదవాలని, కష్టపడకుంటే దేనిలోనూ విజయం సాధించలేమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, వసతి గృహాల్లో చదివే వారు బీద, మధ్య తరగతికి చెందిన విద్యార్థులే ఉంటారని, శ్రద్ధతో చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. ప్రతి ఒక్కరూ అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అబ్దుల్ కలాం చిన్నప్పటి నుంచి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల్లో, గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మంచి సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. అనంతరం సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పరిశ్రమలశాఖ డీజీఎం శాంతికుమార్, ఏఎస్‌డబ్ల్యూవో తదితరులు పాల్గొన్నారు.

నిలకడగా ఎస్సారెస్పీ నీటిమట్టం

మెండోరా(ముప్కాల్) : మండలంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రిజర్వాయర్‌లో నీటిమట్టం నిలకడగా ఉందని ప్రాజెక్టు ఏఈఈ మహేందర్ తెలిపారు. లక్ష్మి కాలువకు 250, కాకతీయ కాలువకు 50, గుత్ప ఎత్తిపోతల పథకాలకు 270 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్తాయి నీటిమట్టం 1091 అడుగులు (90.313 టీఎంసీ) కాగా శుక్రవారం సాయంత్రానికి 1076.00 అడుగులు (42.202 టీఎంసీ) నీరు నిల్వ ఉందన్నారు.



అమ్మో... మొసలి

మెండోరా(ముప్కాల్) : మండలంలోని సోన్‌పేట్ గ్రామ చెరువులోని బండపై గ్రామస్తులకు శుక్రవారం ఉదయం మొసలి కనిపించింది. అటు వైపుగా వెళ్లిన గ్రామస్తులు మొసలిని చూసి భయాందోళనకు గురయ్యారు. ఈ విషయం ఊరంతా వ్యాపించడంతో గ్రామస్తులు ఆందోళన చెందారు. చెరువులో మరికొన్ని మొసళ్లు ఉండవచ్చనే అనుమానం వ్యక్తం చేశారు. చేపలు పట్టేందుకు గంగపుత్రులు, బట్టలు ఉతికేందుకు మహిళలు చెరువులోకి వెళ్లవద్దని గ్రామపెద్దలు సూచించారు. సంబంధిత అధికారులు స్పందించి చెరువులో ఉన్న మొసళ్లను పట్టుకొని జూ కి తరలించాలని కోరారు.